DATE: 28-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 51

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం 28 మే, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కార్మిక లోకాన్ని ఇక్కట్లకు గురి చేస్తున్న కేంద్రం
ప్రైవేటీకరణతో రానున్న రోజుల్లో ఉద్యోగాలు దక్కవు

5లో



ప్రవాసీ కార్మికుల సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలి
ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ డిమాండ్

5లో

## హైదరాబాద్‌లో జెడ్‌ఎఫ్ విస్తరణ

### దావోస్ వేదికగా కేటీఆర్‌తో చర్చించిన ప్రతినిధులు



హైదరాబాద్,మే27: దావోస్‌లో కెటిఆర్ పర్యటనతో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. తాజాగాజర్మనీకి చెందిన జెడ్‌ఎఫ్ సంస్థ హైదరాబాద్‌లో విస్తరణ ప్రణాళికలు ప్రకటించింది. ఈ మేరకు దావోస్ వేదికగా రాష్ట్ర మంత్రి కేటీఆర్‌తో ఆ సంస్థ ప్రతినిధులు సమావేశమై విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. 3 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తూ విస్తరణ ప్రణాళికలను చేపట్టనుంది. నానక్‌రాంగూడలో కొత్త మొబిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మొబిలిటీ కేంద్రాన్ని జూన్ 1వ తేదీన ప్రారంభించనున్నారు. ప్రపంచంలో 100 ఏరియాల్లో, 18 మేజర్ డెవలప్‌మెంట్ సెంటర్లలో తమ కార్యకలాపాలను జెడ్‌ఎప్ సంస్థ కొనసాగిస్తోంది. జెడ్‌ఎఫ్ సంస్థకు కేటీఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



### నిఖత్ జరీన్, షూటర్ ఇషాసింగ్‌లకు

## ఘనస్వాగతం

- ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికిన మంత్రులు
- ఆమె దేశానికే గర్వకారణమన్న గౌడ్, ప్రశాంత్ రెడ్డి
- ప్రభుత్వ ప్రోత్సాహంతో మరిన్ని పథకాలు సాధిస్తానన్న నిఖత్

హైదరాబాద్,మే27 : అంతర్జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం శంషాబాద్‌లో నిఖత్‌కు స్వాగతం పలికిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించేందుకే ఉద్యోగ అవకాశాల్లో ప్రభుత్వం 2శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దేశం గర్వించదగ్గ ప్లేయర్లని తెలంగాణ నుంచి తీసుకోస్తామన్నారు. ప్రతిభ గలవారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. కొందరు పుల్లలు పెట్టేందుకే తెలంగాణకు వస్తారు.. వాళ్లు ఏదీ చేయరు.. చేయనివ్వరని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ప్లేయర్ల హబ్‌గా తెలంగాణ మారిందని మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ప్లేయర్లు నిఖత్, ఈషా సింగ్, సౌమ్య తెలంగాణకే గర్వకారణమని చెప్పారు.

- మిగతా 2లో

### అండమాన్‌ను తాకిన
## రుతుపవనాలు

జూన్ 1న కేరళలో ప్రవేశిస్తాయన్న ఐఎండి



న్యూఢిల్లీ,మే27: ఎండలతో అల్లాడిపోతున్న ప్రజలకు శుభవార్త అందింది. రుతుపవనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఇవి భారతదేశంలోకి ప్రవేశం ఇస్తాయని, అండమాన్, నికోబార్ దీవులను తాకాయని ఐఎమ్‌డి వెల్లడించింది. జూన్ 1వ తేదీన కేరళలో ప్రవేశించే రుతుపవనాలు ఈసారి ముందుగానే వస్తాయని తెలిపింది. అయితే రుతుపవనాలు బలహీనంగా మారే అవకాశం ఉందని, జూన్ మొదటి వారంలో నెమ్మదిగా పురోగమిస్తుందని వెల్లడించింది. మే 27 నాటికి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని వెల్లడించిన ఐఎమ్‌డి

- మిగతా 2లో

### కాళేశ్వరానికి జాతీయ హోదా
## ఎందుకు ఇవ్వరు

తెలంగాణకు ఏం చేశారో చెప్పండి

బిజెపి పాలిత రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇచ్చే దమ్ముందా

కుటుంబ పాలన అంటూ ఎద్దేవా చేయడం ప్రధానికి తగదు

ప్రధాని మోడీ తీరుపై మండిపడ్డ మంత్రులు



హైదరాబాద్,మే27: తెలంగాణకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏం చేశారో చెప్పగలరా? అంటూ పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. కేవలం తెలంగాణ పైనా, ముఖ్యమంత్రి కేసీఆర్ పైనా ప్రధాన మంత్రి మోదీ తన అక్కసు వెళ్లబోసుకున్నారని అన్నారు. శుక్రవారం మంత్రి తలసాని మరో మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో లేదా? కాళేశ్వరం ప్రాజెక్టు కు జాతీయ హోదా ఎందుకు ఇవ్వరని అన్నారు. రాష్ట్రానికో వేషం, తీరొక్క డ్రెస్సులతో షో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రశ్నించిన వారిని కేంద్ర సంస్థలను అడ్డం పెట్టుకొని బెదిరించాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. అధికారం ప్రజలు ఇచ్చిన అవకాశం అని అన్నారు. మీ ప్రభుత్వాన్ని రద్దు చేసే దమ్ముందా...మేము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దుల లాగా అమలు అవుతున్నాయి.తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది.తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయా అంటూ ప్రశ్నించారు. దమ్ముంటే 24గటల కరెంట్ అమలు చేసిచూపాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ముఖ్య మంత్రి కెసిఆర్ కుటుంబాన్ని

- మిగతా 2లో

### కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

వచ్చేయేడు నుంచే ఆంగ్ల విద్యాబోధనకు శ్రీకారం

పుస్తకాల ముద్రణ కూడా పూర్తి అయ్యింది

మనబస్తీ-మనబడి కార్యక్రమంలో మంత్రి సబిత



హైదరాబాద్,మే27: వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లంలో బోధన సాగుతుందని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో.. మన బస్తీ-మన బడి కార్యక్రమంలో భాగంగా మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ సహా ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కలిసి... అలియా, మహబూబియా పాఠశాలలను సందర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధించాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే

- మిగతా 2లో

### త్వరలో 750 డాక్టర్ పోస్టులు భర్తీ

ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రావు

వికారాబాద్,మే27: రాష్ట్రంలో త్వరలో 750 డాక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రజా వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రావు వెల్లడించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలో పలు సర్కారు దవాఖానలను శ్రీనివాస్ రావు సందర్శించారు. అనంతరం జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

- మిగతా 2లో



### అమ్మవారి విగ్రహం తొలగింపు అవాస్తవం

పుకార్లపై అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి తలసాని

2



### ముని్సపల్ ఉద్యోగాల భర్తీలో
## అక్రమాలు!!

- దీక్షకు దిగిన ఏలేటి గృహనిర్బంధం
- నిర్మల్ ముని్సపల్ నియామకాలు వెనక్కి
- అవకతవకల ఆరోపణలపై స్పందించిన మంత్రి

నిర్మల్,మే27: ముని్సపల్ ఉద్యోగాల భర్తీలో అక్రమాలపై కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నేత మహేశ్వర్‌రెడ్డి దీక్షకు అనుమతి నిరాకరించిన పోలీసులు ఆయన గృహనిర్బంధం చేశారు. దీంతో ఇంటి వద్దే కాంగ్రెస్ నేత దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముని్సపల్ ఉద్యోగాలను టీఆర్ఎస్ నేతలు అమ్ముకున్నారని ఆరోపించారు. తాను దీక్ష చేస్తానని అంటే అనుమతి ఇవ్వడం లేదని, జరిగిన తప్పుకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బాధ్యత

- మిగతా 2లో

### సాధారణ ప్రసవాల సంఖ్య
## పెరగాలి

2లో

- మెదక్‌లో ఆస్పత్రి ప్రారంభోత్సవంలో హరీష్‌రావు

### కేసీఆర్ కుటుంబం చేతిలో
# తెలంగాణ బందీ

కేంద్రం ఇచ్చే వాటాపై చర్చకు మేం సిద్ధమే

గతంలోనూ సంచలనాలు సృష్టిస్తామన్నారు

మార్పు రాకుంటే..ప్రజలే కెసిఆర్‌ను మార్చేస్తారు

రాజకార్ల వారసులతో కలసి రాజ్యం ఏలుతున్నారు

మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మే27: తెలంగాణ భవిష్యత్ కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం పాత్రపై కేసీఆర్ తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ, మూడెకరాలు, నిరుద్యోగభృతి, కేజీ టు పీజీ ఎందుకు అమలు కావడం లేదు? అని ప్రశ్నించారు.తెలంగాణకు కేంద్రం ఏమి చేయలేదో.. చెప్పాలని నిలదీశారు. టీఆర్ఎస్ పార్టీలో గుణాత్మమైన మార్పు రావాలన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌లో ఓటమి చింత పెరిగిందన్నారు. టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి దళితుడికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం కట్టుబడి ఉందని చెప్పారు. సుప్రీం కోర్టులో కేసులతో వర్గీకరణ ఆలస్యం అవుతుందన్నారు. మసీదులు కూల్చు తామని బండి సంజయ్ అనలేదన్నారు. 18 గంటలు కష్టించే ప్రధాని మోదీని

- మిగతా 2లో

## ప్రజానాడి




- మిగతా 2లో

### కూతుళ్ళే కొడుకుల్గా
## పాడె మోసిన దుస్థితి



జగిత్యాల మే 28 (ప్రజా మంటలు) : జగిత్యాల రూరల్ మం. చలిగల్ గ్రామానికి చెందిన బాలే లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించగా, బందువుల సహకారం

- మిగతా 5లో

## నిఖత్ జరీన్, షూటర్ ఇషాసింగ్‌లకు
# ఘనస్వాగతం

మొదటిపేజీ తరువాయి..

ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దేశం గర్వించదగ్గ ప్లేయర్లని తెలంగాణ నుంచి తీసుకోస్తామన్నారు. ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ తిరిగొచ్చింది. టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో జరిగిన




ఛాంపియన్‌షిప్‌లో పసిడి పంచ్‌తో అదరగొట్టిన ఈ నిజామాబాద్ బిడ్డకు.. హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. దేశం తలెత్తుకునేలా చేసిన తెలంగాణ బిడ్డకు స్వాగతం చెప్పేందుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు శంషాబాద్ ఎయిర్‌పోర్టు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆమె బయటకు రాగానే పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. నిఖత్ జరీన్‌కు స్వాగతం పలికేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి కూడా ఎయిర్‌పోర్టుకు వచ్చారు. ఆమెకు పూల బొకే ఇచ్చి స్వాగతించారు. క్రీడాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారని, వాటి సహకారంతో నేడు నిఖత్ జరీన్ ప్రపంచ ఛాంపియన్ అయిందని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ క్రీడాకారులు నిర్లక్ష్యానికి గురయ్యారని, తెలంగాణ వచ్చిన తర్వాత వారందరికీ టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా నిఖత్ జరీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె తల్లిదండ్రుల త్యాగం, ప్రభుత్వ సహకారం, అకుంఠిత పట్టుదల వల్లనే నిఖత్ జరీన్ ఇంత గొప్ప విజయం సాధించిందని కొనియాడారు. నిజామాబాద్‌కే చెందిన షూటర్ ఇషా సింగ్ కూడా షూటింగ్‌లో పతకాలు సాధించిన విషయాన్ని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఎంత సపోర్ట్ ఇస్తుందో ఈ విజయాలే చెప్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన సహకారంతోనే తను ఈ విజయం సాధించానని ఈ సందర్భంగా నిఖత్ జరీన్ వెల్లడిరచింది. సీఎం కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పిన ఆమె.. 'ఎమ్మెల్సీ కవిత గారి సపోర్ట్ వల్లే ఈ స్థాయికి వచ్చాను. తెలంగాణ ప్రభుత్వం నాకు చేసిన సహకారాన్ని ఎన్నటికీ మర్చిపోలేను' అని పేర్కొంది.

## త్వరలో 750 డాక్టర్ పోస్టులు భర్తీ

మొదటిపేజీ తరువాయి..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పీహెచ్‌సీలలో ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇందులో భాగంగా వైద్యులకు శిక్షణ ఇస్తామన్నారు.

ఇకమీదట డిప్యూటీ డీహెచ్‌ఎంవోలు, ప్రోగ్రాం ఆఫీసర్‌ల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ప్రతి పీహెచ్‌సీలో 3 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని ఆయన పేర్కొన్నారు. సర్కారు దవాఖానలో సాధారణ ప్రసవం చేస్తే రూ.3,000 అందజేస్తామని వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి తుకారాం భట్, అధికారులు పాల్గొన్నారు.

## అండమాన్‌ను తాకిన రుతుపవనాలు

మొదటిపేజీ తరువాయి..

ఇంకా నాలుగు రోజులు ఆలస్యమవుతుందని తెలిపింది. రుతుపవనాల ఎంట్రీకి సంబంధించి ఎలాంటి సూచనను ఇవ్వలేదని ఎ.ఓ.ఆ డైరెక్టర్ జనరల్ ఎం. మోహపాత్ర తెలిపారు. గాలుల స్థిరత్వం, బలం పుంజుకొంటేనే కేరళకు రుతుపవనాలు తాకుతాయని వాతావరణ నిపుణులు వెల్లడిస్తున్నారు. జూన్ 2, జూన్ 8 మధ్య ఈశాన్య భారతదేశంలో వర్షపాతం సాధారణ స్థాయికి చేరుకొంటుందని, మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని పేర్కొంది. రుతుపవనాల కదలిక నిదానంగా కొనసాగవచ్చని, అయితే.. నైరుతి అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో రుతుపవనాలు విస్తరించాయని తెలిపింది. ఆగ్నేయ అరేబియా సముద్రం, మాల్దీవులు, దక్షిణ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించినట్లు పేర్కొంది. మరోవైపు మే 29 వరకు వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ను ఐఎమ్‌డి ఉపసంహరించుకుంది.

### అభివృద్ధితో వారికి మింగుడు పడడం లేదు

మెదక్,మే27: 70 ఏళ్లలో బీజేపీ, కాంగ్రెస్ చేయనిది.. 7 ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 70 ఏళ్లల్లో రాష్ట్రాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేక పోయారని మండిపడ్డారు. ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి మోదీ వచ్చి రాష్ట్రం గురించి ఒక్క మాట అయినా చెప్పారా.. రాష్ట్రం కోసం ఏమైనా మాట్లాడారా.. అని నిలదీశారు. శుక్రవారం మెదక్ జిల్లా మనోహరబాద్‌లో డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రారంభించి.. లబ్దిదారులతో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ మీడియాతో మాట్లాడుతూ.. గీతారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో తాగడానికి మంచి నీళ్లు కూడా లేవు అని చెప్పారు. కేసీఆర్ వచ్చాక తాగు, సాగు నీళ్ల కొరత లేదు, కరెంట్ కొరత లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ వాళ్లు ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడుతారు. తెలంగాణను చూసి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం ఓర్వడం లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, మోదీ వచ్చారు... పేదల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క మాట అయినా చెప్పలేదు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం తాము? పాటు పడతామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం వడ్లు కొననని అన్నది. కక్ష కట్టి మోదీ ప్రభుత్వం రైతులను మోసం చేయాలని చూసిందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ మీ డిక్లరేషన్ ముందు ఛత్తీస్‌గడ్‌లో అమలు చేయి. అక్కడ ఎందుకు వడ్లు కొనడం లేదని ప్రశ్నించారు.

## కేసీఆర్ కుటుంబం చేతిలో
# తెలంగాణ బందీ

మొదటిపేజీ తరువాయి..

విమర్శించే నైతికహక్కు టీఆర్ఎస్‌కు లేదని మండిపడ్డారు. కుటుంబ పార్టీల కారణంగా దేశంలో అవినీతి పెరిగిందని కిషన్‌రెడ్డి తెలిపారు. గ్రామపంచాయతీలకు కేంద్రం ఎంత.. రాష్ట్రం ఎంత ఇచ్చిందో సీఎం కేసీఆర్ చర్చకు సిద్ధమా అంటూ కేంద్ర మంత్రి సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిన్న బెంగళూరుకు వెళ్లి దేశ మాజీ ప్రధాని దేవెగౌడను కలిసి రెండు నెలల్లో సంచలనం సృష్టిస్తామని వ్యాఖ్యలు చేశారని.. ఇలా గతంలో కూడా చేశారని ఆయన ఎద్దేవా చేశారు.

రజాకార్ల వారసులు, నిజాం వారసులు కలిసి తెలంగాణను ముంచుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో తప్పకుండా మార్పు వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలో తప్పకుండా మార్పు వస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని, వారు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు.

హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజలు అనుకున్న వారినే గెలిపించారని.. వందల కోట్లు ఖర్చు చేసినా సరే ప్రజలు అనుకున్న వారికే ఓట్లు వేశారని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెరాసకు వ్యతిరేకంగా ఫలితాలు వస్తాయని.. భాజపాపై తెరాస ఎంత విషం చిమ్మినా ఆ పార్టీకి ప్రజలు ఓట్లు వేయరన్నారు. ఎస్సీ సమాజానికి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వారిని సీఎం చేస్తారా అంటూ ప్రశ్నించారు. సిద్ధాంతపరంగా కుటుంబ రాజకీయాలకు భాజపా వ్యతిరేకమని.. ప్రధానంగా కుటుంబ పార్టీలను వ్యతిరేకిస్తున్నామన్నారు. కుటుంబ పార్టీలు పూర్తిగా దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని కేంద్ర మంత్రి మండిపడ్డారు. సీఎం గతంలో కూడా ప్రళయం సృష్టిస్తా, భూకంపం సృష్టిస్తా, భాజపాని బంగాళాఖాతంలో కలపాలి అని ఎన్నో వ్యాఖ్యలు చేశారని ఆయన ఎద్దేవా చేశారు. గుణాత్మక మార్పు అన్నారు.. ముందు వారి పార్టీలో గుణాత్మక మార్పు రావాలని కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రధాని మోదీ రోజుకు 18 గంటలు పనిచేస్తారు.. అదే కేసీఆర్ నెలకు 18 గంటలు పని చేస్తారని విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవిష్యత్ కేసీఆర్ చెప్పు చేతల్లో పెట్టుకున్నారు. 8 ఏండ్లలో తెలంగాణను దోచుకుంది సరిపోదా ...మీలో గుణాత్మకమైన మార్పు లేకుండా మార్పు సాధ్యమా. మీలో మార్పు రాకపోవచ్చు.. కానీ ప్రజలు దాన్ని మారుస్తారు. వచ్చే ఎన్నికల్లో భాజపాకి పట్టం కడతారు. కేసీఆర్ భాజపాపై ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కేసీఆర్?కు సంబంధించిన మీడియా భాజపాపై బూటకపు వార్తలు రాస్తోంది. మాది గుజరాత్ పార్టీ అంటారా?. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎన్నో రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీ మాది. భాజపాలో అధ్యక్షుడికి 2 దఫాలుగా మాత్రమే అవకాశం ఉంటుంది.. కానీ మీ పార్టీలో సర్వం మీరే. జేపీ నడ్డా, ప్రధాని మోదీ తరువాత వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులు ఎవరూ ఉండరు. ఇలా మీకు చెప్పే దమ్ముందా?. ఇదేమైనా రాజుల రాజ్యమా?. కల్వకుంట్ల కుటుంబానికి తెలంగాణ ప్రజలు జీపీఏ రాసిచ్చారా. కల్వకుంట్ల కుటుంబానికి శాపం ఉన్నట్లుంది. నిజం చెబితే 1000 ముక్కలు అవుతుందనే శాపం ఉంది అనుకుంటా. అందుకే వారు నిజం చెప్పడానికి భయపడుతున్నారు. తెలంగాణకు కేంద్రం ఏం ఇవ్వకుండానే ఇంత అభివృద్ధి సాధ్యమైందా. అని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బస్తీ దవాఖానాకు ఇస్తున్న నిధుల్లో కేంద్ర వాటా లేదా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆర్థిక సంస్థలు రుణాలు ఇచ్చింది నిజం కాదా అని ఆయన అన్నారు. గుణాత్మకమైన మార్పు మీ ప్రభుత్వానిదా.. మా ప్రభుత్వానిదా అంటూ ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్‌పై ఒక్క రూపాయి కూడా తగ్గించని మీరు.. మాపై విమర్శలు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఈబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నాం. కేసీఆర్ కూతలకు ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరు. ఒకరు రజాకార్ల వారసులు.. ఇంకొకరు నిజాం వారసులు.. ఇద్దరూ కలిసి తెలంగాణను ముంచుతున్నారు. కేసీఆర్ వెళ్లి కుటుంబ సభ్యులతో సహా సోనియా గాంధీ కాళ్లు ఎందుకు మొక్కారు. ఎరువుల కర్మాగారం తెలంగాణకు ఇచ్చింది కేంద్రం కాదా.. శంకుస్థాపన చేసింది మోదీ.. ప్రారంభించింది కూడా మోదీనే. మీరు అధికారంలోకి వచ్చి ఏం చేశారో చెప్పండి.. ఉన్నవాటి పేర్లు మార్చడం తప్ప ఏమీ చేయలేదు. మెట్రో మీరు కట్టించారా అని నిలదీసారు.

## సాధారణ ప్రసవాల సంఖ్య
# పెరగాలి

మెదక్,మే27:

రాష్ట్రంలోని ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ ప్రసవాలు 30 నుంచి 56 శాతం పెరిగాయని, కాన్పుల శాతం మరింత పెరగాల్సి ఉందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. అందుకు ఆశాలు బాధ్యత తీసుకోవాలని హరీశ్ రావు అన్నారు. మెదక్‌లో రూ. 17 కోట్లతో ఏర్పాటు చేసిన మాతా,శిశు అరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం దళిత బంధు లబ్ది దారులకు యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..మెదక్ పట్టణంలో 100 పడకల దవాఖానను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ దవాఖాన మొత్తం కాన్పుల కోసమే. చిన్నారుల కోసం మంచి వైద్యం అందుతుందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి హాస్పిటల్ నిర్మాణం కోసం ఎంతో చొరవ చూపారని ఆయన పేర్కొన్నారు. ఇందులో మెటర్నిటీ వార్డ్, లేబర్ రూం, ఆపరేషన్ థియేటర్, పీడియాట్రిక్ వార్డ్, పీఐసీయూ, ఎస్ఎన్‌సీయూ, ఆంటి నాటల్ వార్డ్, పోస్ట్ నాటల్ వార్డ్ వంటి సదుపాయాలు ఉన్నాయని మంత్రి వివరించారు. సీఎం కేసీఆర్ సర్కార్ దవాఖానల్లో సకల వసతులు కల్పిస్తున్నారు. ఇందులో ప్రసవాల సంఖ్య మరింతగా పెరిగేలా ఆశాలు బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు.సాధారణ కాన్పుల కోసం కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. రాబోయే రోజుల్లో సాధారణ ప్రసవాలకు వైద్య సిబ్బందికి ఇన్సెంటివ్ రు. 3,000 ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆశాల పరిధిలో కేసులు ఎక్కువైతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంచి చేస్తే హైదరాబాద్ పిలిచి సన్మానం చేసినం. కొందరి వల్ల అందరికి చెడ్డ పేరు వస్తుందన్నారు. కరోనా సమయంలో ఎంతో కష్టపడ్డారు. ఎంతో చేశారు. కానీ, ఎక్కడైనా చిన్న తప్పు జరిగితే అందరూ పని చేయనట్టు అవుతుందన్నారు. అందుకే ఆ ఒక్కరూ మారాలి.. లేకుంటే చర్యలు తప్పవన్నారు. ప్రతి నెల మూడో తారీఖున ఆశాలతో టెలి కాన్ఫరెన్స్ ఉంటుంది. అందరూ సిద్ధంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ఎవరు పని చేయకున్నా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. దళితబంధు ఒక ఉద్యమం అంటూ... మెదక్‌లో వంద మంది లబ్దిదారులకు యూనిట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో మెదక్ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తుందని మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. త్వరలో వైద్య కళాశాలకు సంబంధించి ఉత్తర్వులు అందజేస్తామని మంత్రి ప్రకటించారు. వైద్య రంగానికి తెలంగాణ సర్కార్ పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాలను కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించే విధంగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో వుండే సౌకర్యాలన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ కల్పిస్తున్నామన్నారు.

## కాళేశ్వరానికి జాతీయ హోదా
# ఎందుకు ఇవ్వరు

మొదటిపేజీ తరువాయి..

కుటుంబ పాలన అని పేర్కొనడం అవివేకమని అన్నారు. తెలంగాణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమాలలో కెసిఆర్ కుటుంబం పాల్గొన్నది. ఇష్టానుసారంగా మాట్లాడుతున్న బిజెపి నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత అధినాయకత్వానిదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో సురక్షితంగా ఉన్నందున భారీగా పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రధానికి ముఖ్యమంత్రులు ఎందుకు స్వాగతం పలికేందుకు రావడం లేదో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయగా, నూతనంగా 80 వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ లు జారీ చేశామని, కానీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతున్న చరిత్ర మీది కాదా? అన్నారు. ఇలాంటి మాటలుకట్టిపెట్టి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం, ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేయాలన్నారు.

### దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం

వాషింగ్టన్,మే27: వరి దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం పంజాబ్‌ను మించి పోయిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ఆ ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆయన కొనియాడారు. అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి వర్జీనియా రాష్ట్రం ఆల్డి నగరంలో ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐల మీట్/గ్రీట్ నిర్వహించారు. సుమారు 300 మంది ఎన్ఆర్ఐలు ఇందులో పాల్గొన్నారు.

కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పై ఎన్ఆర్ఐలు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి జగదీష్ రెడ్డి సమాధానమిచ్చారు. ఎన్ఆర్ఐల డెవలప్‌మెంట్ ఫోరమ్‌కు చెందిన బొజ్జ అమరేందర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. వరి దిగుబడిలో రాష్ట్రం పంజాబ్ ను మించిపోయిందన్నారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేయడంలో కేంద్రం చేతులు ఎత్తేస్తే సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో స్పందించి కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలుపరిచిన మిషన్ భగీరథతో ఎ÷-లోరోసిస్ రహిత రాష్ట్రంగా తెలంగాణ మారిందన్నారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థలతో సహా దేశ, విదేశీ సంస్థలు కితాబిచ్చాయన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రం యావత్ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. అందుకు సీఎం కేసీఆర్ దార్శనికతకు అద్దం పడుతుందన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ నందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా రికార్డుల కెక్కిందన్నారు. అద్భుతమైన పాలనతో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రగతి పై చర్చను నిర్వహించిన కార్యక్రమ నిర్వాహకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నంద్యాల దయాకర్ రెడ్డి తో పాటు ఎన్ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, మనోహర్, కాల్వల విషు, పాదురు శ్రవణ్, అమరేందర్ బొజ్జ, సుధా కొండరావు, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్‌లోనే బోధన ఉంటుంది. పుస్తకాలను ముద్రించడం కూడా జరిగిందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. 7,300 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల తీసుకొస్తున్నామన్నారు. మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ బషీర్‌బాగ్ అలియా, మహబూబియా పాఠశాలల్లో జరుగుతున్న పనులను మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్ పరిశీలించారు. పాఠశాలల్లో అభివృద్ధి చేస్తూ అన్ని సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నామని సబితా అన్నారు. రంగులు వేయటమే కాదు భవనాలు, తాగునీరు, మరుగుదొడ్లు, డిజిటల్ తరగతుల ఏర్పాటు జరుగుతుందన్నారు. ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నామని... నాడు నేడు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ఒకసారి చూడాలన్నారు. 75 శాతం పనులు పూర్తయ్యాయని.. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నా మని మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. తల్లిదండ్రులందరూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉండే హంగులన్నీ ప్రభుత్వ బడుల్లో ఉండే విధంగా.. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అభివృద్ధి చేస్తున్నాం. 12 విభాగాల్లో పాఠశాలలను అభివృద్ధి చేయాలని కేబినెట్ సబ్ కమిటీలో చర్చించాం. విద్యార్థులు మళ్లీ పాఠశాలకు వచ్చే సమయానికి రూపురేఖలు మార్చాయాలనే సంకల్పంతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రులు, శాసనసభ్యులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.

## అమ్మవారి విగ్రహం తొలగింపు అవాస్తవం

పుకార్లపై అప్రమత్తంగా ఉండాలన్న మంత్రి తలసాని

హైదరాబాద్,మే27: ఉజ్జయిని మహంకాళి అమ్మవారి విగ్రహం తప్పిస్తున్నారనే ప్రచారం అవాస్తవమని, అమ్మవారి విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆలయంలో మూల విరాట్ మార్పు ఆలోచన లేదని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసేవారిని అమ్మవారే చూసుకుంటారని వెల్లడించారు. కొందరు కావాలనే ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జులై 17, 18 తేదీల్లో ఘనంగా మహంకాళి జాతర ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఘనంగా నిర్వహిస్తు న్నామని చెప్పారు. సికింద్రాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటించారు. ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహం వద్ద అభివృద్ధి పనులను పరిశీంచారు. అనంతరం ఉజ్జయిని ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. అలాగే ఎంజీ రోడ్డులో గాంధీ విగ్రహం తొలగింపు ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. విగ్రహం తొలగిస్తున్నారంటూ ప్రతిపక్షాలు రో÷-లడెక్కడం విడ్డూరంగా ఉందని చెప్పారు. గాంధీ విగ్రహ పరిసర ప్రాంతాల్లో సుందరీకరణ చేస్తున్నామన్నారు. ఇలాంటిపుకార్లు సృష్టించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

### ధాన్యం తరలింపులో లారీల సమస్య

కామారెడ్డి,మే27: కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని లింగంపల్లి రైతులు తూకం వేసిన ధాన్యాన్ని తరలించాలని కోరుతూ ఇటీవల ఎల్లారెడ్డి–కామారెడ్డి రహదారిపై ద్విచక్ర వాహనాలను అడ్డు పెట్టి రాస్తారోకో చేశారు. కొనుగోలుచేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ఇదే విసయాన్ని పలుప్రాంతాల్లో ఆందోళనల ద్వారా రైతులు తెలియ చేస్తున్నారు. లింగంపల్లి గ్రామంలో 20 రోజుల క్రితం సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ధాన్యం తూకం పూర్తయినా లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నాయని వాటిని తరలించే వరకు రైతులు కాపలా ఉండాల్సి రావడంతో లారీలు పంపాలని కోరుతూ రాస్తారోకో చేశారు. 20 రోజులుగా కేవలం 7 లారీల ధాన్యం మాత్రమే రైస్‌మిల్లులకు తరలించారని కొనుగోలు కేంద్రం వద్ద మరో 30 లారీల ధాన్యం నిల్వ లు ఉన్నాయని లారీలను తొందరగా పంపేలా చూడాలని సహకార సంఘం అధికారులను, వ్యవసాయ అధికారులను, రెవెన్యూ అధికారులను కోరినా వారు స్పందించడం లేదని రైతులను చిన్నచూపు చూస్తున్నారని వారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలి

యోగాతో వ్యాధులకు దూరంగా ఉంటాం

యోగా ఉత్సవ్‌లో గవర్నర్ తమిళసై

హైదరాబాద్,మే27: నిత్యజీవితంలో యోగా ఒక భాగంగా మారాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సూచించారు. నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని.. అనేక శారీరక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇస్లాం దేశాలు కూడా యోగాను ఆదరిస్తున్నాయని చెప్పారు. యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని వెల్లడించారు. అంతర్జాతీయ యోగా



దినోత్సవాన్ని పురస్కరించుకుని కౌంట్‌డౌన్ పేరుతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో యోగా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం యంగ్‌గా ఉండాలంటే యోగా చేయాలని ప్రజలకు గవర్నర్ తమిళిసై సూచించారు. యోగాతో ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఫిట్‌గా ఉండేందుకు ఉపయోగ పడుతుందని, హైపర్ టెన్షన్ వంటివి దూరం అవుతాయని తెలిపారు. జూన్ 21 న యోగాడేను జరుపుకోవడానికి ప్రధాన కారణం ఆ రోజు యేడాది మొత్తం మీద ఎక్కువ పగలు ఉండే రోజు అని చెప్పుకొచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా 190 పైగా దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో ముస్లిం దేశాలు కూడా ఉన్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. జూన్ 21ని యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా యోగా డే నిర్వహణ జరగనుందన్నారు. జూన్ 21న ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం దగ్గర యోగా డే వేడుకలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అందరూ పాల్గొని యోగా డేను విజయవంతం చేయాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సర్బానంద సోనోవాల్ అన్నారు. ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగా భాగం కావాలని సూచించారు. యోగాతో ఆరోగ్యమే కాకుండా.. మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఆరోగ్యానికే కాదు.. మనసుకూ మేలు చేస్తుంది. అందుకే ప్రతి ఒక్కరు రోజులో కనీసం 15 నిమిషాలైనా యోగా చేయాలని సూచిస్తారు డాక్టర్లు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటాం. అయితే ఈ ఏడాది యోగా డేను కాస్త వైవిధ్యంగా నిర్వహించాలని కేంద్ర ఆయుష్–సాంస్కృతిక, పర్యాటక శాఖలు నిర్ణయించాయి. జూన్ 21న అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని దానికంటే 25 రోజుల ముందే యోగా ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం ఈ వేడుకకు వేదిక అయింది. స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో కౌంట్‌డౌన్ పేరుతో యోగా ఉత్సవ్ నిర్వహిస్తున్నారు. 50 రోజుల కౌంట్‌డౌన్‌ను ఇటీవలే అసోంలో నిర్వహించారు. 25 రోజుల కౌంట్‌డౌన్‌ను దక్షిణ భారతదేశంలో నిర్వహించాలని నిర్ణయించగా.. దానికి హైదరాబాద్‌ను ఎంపిక చేశారు. తొలుత ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టగా.. తరవాత పర్యాటక శాఖకు కూడా ప్రధానమంత్రి ఇందులో భాగస్వామ్యం కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు ప్రత్యేక గుర్తింపు ఉందని కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యోగా ఉత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందనిఅన్నారు. యోగా జీవితంలో భాగంగా మారిందని.. ఆరోగ్యంగా ఉండాలని అది దినచర్యగా మారాలని చెప్పారు. యోగాకు మరింత గుర్తింపు తీసుకువస్తోన్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల యవ్వనంగా ఉంటారని.. అనేక శారీరక రుగ్మతల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసైతోపాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సర్బానంద సోనోవాల్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, క్రికెటర్ మిథాలి రాజ్, సినీ నిర్మాత దిల్ రాజు, మా అధ్యక్షుడు మంచు విష్ణు పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండల పొలాస గ్రామానికి చెందిన బదినపల్లి నర్సయ్య పంక్చర్ షాప్ ఇటీవల పిడుగు పాటు తో దగ్ధం కాగా నర్సయ్య ను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని, అధైర్య పడవద్దని అన్నారు. వెంట ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, తదితరులున్నారు.



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ గ్రామ మాజీ సర్పంచ్ కాటిక రాజమౌళి సంవత్సరీకానికి హాజరైన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్. వెంట నల్గొండ సర్పంచ్ నర్సింగరావు, స్థానిక ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి ఉన్నారు

## 26వ వార్డులో డ్రెయినేజీ పనులు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జమున

**జనగామ మే 27 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు సుభాష్ విగ్రహం దగ్గర రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రెయినేజీ నిర్మాణ పనులను జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున కొబ్బరి కాయ కొట్టి



ప్రారంభించారు. ప్రజల మౌలిక అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో పయనింప జేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పోకల జమున అన్నారు. ఈకార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్సు జనగామ అధ్యక్షులు పోకల లింగయ్య, ప్రజా కళాకారులు జి.కృష్ణ, వార్డు ప్రముఖులు పూస రాజు, మురళి, గద్దం రఘు, బుర సత్యనారాయణ బిట్ల నారాయణ జహంగీర్, శ్రీలత, కాంట్రాక్టర్ చారబుడ్ల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న జనగామలో మోకాలు, తుంటి కీళ్ల మార్పిడి క్యాంప్

**జనగామ మే 27 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ఆస్పత్రి కేంద్రంలో ఈనెల 27న మోకాలు తుంటి కీళ్ల మార్పిడి క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్



పగిడిపాటి సుగుణాకర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల 4వ శనివారం మోకాలు తుంటి కీళ్ల మార్పిడి క్యాంప్ ఉంటుందని తెలిపారు. జనగామ పరిసర ప్రాంతం, జిల్లా వాసులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు మోకాలు కీళ్ల మార్పిడి చేసుకోవడానికి ఈ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కొక్క కాలుకు సుమారు మూడు లక్షల రూపాయలతో, ఐదు లక్షల రూపాయల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సుగుణాకర్ రాజు ప్రకటనలో కోరారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ఎమ్.డి. మాజీద్ ఖాన్



**కరీంనగర్ మే 27 (ప్రజామంటలు):** భారతదేశంలో హిందూ ముస్లిం భాయి భాయి అనే విధంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్నవారి మధ్యలో బండి సంజయ్ వ్యాఖ్యలు చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని తెలంగాణ కాంగ్రెస్ యువజన కార్యదర్శి ఎండి మాజీద్ తీవ్రంగా మండిపడ్డారు. బండి సంజయ్ వెంటనే హిందువులకు ముస్లిములకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొడుతు పబ్బం గడుపుకోవడం జరుగుతుంది. బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ కు అభివృద్ధి ఎమి చేసాడో ప్రజలకు సమాదానం చెప్పాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ పక్షాన డిమాండు చేస్తున్నాం. దివాల కొరు రాజకీయం చేయడము మానుకో బండి సంజయ్. చిల్లర వేషాలు వెస్తే తరిమి కొడతామని హెచ్చరిస్తున్నామన్నారు.

## మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీనివాస్ రావు

**జగిత్యాల ప్రతినిధి మే 27 ( ప్రజామంటలు):** జాతీయ మానవహక్కుల కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎ. శ్రీనివాస్ రావు నియామకమయ్యారు. ఈమేరకు



నేషనల్ చైర్మన్ పలక సంపత్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ కు చెందిన శ్రీనివాస్ రావు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు అవినీతిని అంతం చేయడానికి గత కొంతకాలంగా శాంతియుత ఉద్యమాలు చేస్తున్న దృష్ట్యా ఈ నియామకం చేశారని సంపత్ కుమార్ తెలిపారు. రెండేళ్ల పాటు శ్రీనివాస్ రావు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. 29 న రాష్ట్ర స్థాయి సమావేశం ఈనెల 29 న జాతీయ మానవహక్కుల కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు తెలిపారు. అన్నీ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం కొనసాగుతుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన

### కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల రూరల్ మే 27 (ప్రజామంటలు):** మండలం వెల్దుర్తి, సంగంపెల్లి మరియు గుట్రాజ్ పల్లి గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు మన బడి కార్యక్రమాన్ని దాదాపు 60 లక్షల వ్యయంతో ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలు పాఠశాలలు మూసి వేసిన పరిస్తితి ఏర్పడ్డది అని, పిల్లల చదువులకు ఇబ్బందిగా మారిందని, ప్రపంచం మొత్తం ఇదే పరిస్తితిగా ఉన్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నీళ్లు, నిధులు, నియామకాలు సాధన కోసేనని, ఆంధ్ర తో పోల్చితే తెలంగాణలో మౌలిక సదుపాయాలు, పాఠశాల విద్య,రవాణా వెనకబడి పోయిందనీ, ఆంధ్ర తో పోల్చితే తెలంగాణ వెనకబడి పోయిందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్య, వైద్యం కు అధిక ప్రాధాన్యం ఇస్తూ, నిధులను కేటాయించారని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 800 గురుకుల పాఠశాలలు ఏర్పాటు ద్వారా 4 లక్షల విద్యార్థులకు ఒక్కో విద్యార్థి పై ఒక లక్ష రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్రం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. అన్ని ప్రభుత్వమే చేయలేదని పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి కొంత ఆర్థిక సహాయం చేయటం ద్వారా పాటశాల అభివృద్ధి సాధ్యమని అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు దేశంలో ఎక్కడా లేని విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే అధికంగా జీతాలు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, మండలంలో 54 పాఠశాలలకు గాను 18 పాఠశాలలు ఎంపిక చేసి అభివృద్ధి చేస్తున్నామని, పిల్లలు ఏ పాఠశాలలో అయితే ఎక్కువ గా ఉన్నారో దాని ప్రాతిపదికన పాఠశాలలను ఎంపిక చేశారని, అందరి భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి సాధ్యమని అన్నారు.

జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లో విద్య వ్యవస్థ పటిష్టానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధికి 7300 కోట్ల బడ్జెట్ కేటాయించి, కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను తీర్చిదిద్ది, బీద, బడుగు వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి



గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని, విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని, వైద్య విద్యను అభ్యసించి, సేవా మార్గం ద్వారానే ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు.

పాఠశాల అభివృద్ధికి పిల్లల తల్లి దండ్రులు సైతం ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్ పాక్స్ చైర్మన్ సందీప్ రావు, మండలపార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్, అంకతి మల్లవ్వ, విజయలక్ష్మి ,జైపాల్ రెడ్డి, మహేశ్వర్ రావు, రాజేశ్వర్ రెడ్డి దామోదర్, ఎంపీటీసీ లు మమత పరుశురాం గౌడ్ డి ఈ మిలింద్, మండల విద్యా అధికారి గాయత్రి, ఎస్ఎంసి ఛైర్మెన్ లు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెహ్రూ వర్ధంతి నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు




డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ, ఈ దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రిగా ఉన్నతమైన పదవులు చేపట్టి ఆర్థిక సంస్కరణలు రూపొందించి ఈ దేశ అభివృద్ధి కోసం పాటుపాడిన వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ గారు, వారు ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళికల ఫలితాల వల్ల నేడు ఈ దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. ఈ దేశ స్వాతంత్రం కోసం పోరాడి జైలుకు వెళ్లిన నెహ్రూ స్వాతంత్ర్యానంతరం సమైక్యత కోసం దేశ అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప మహనీయులు అని, వారిని స్పూర్తిగా తీసుకుని మేమంతా ఈ దేశం కోసం, కాంగ్రెస్ పార్టీ నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తామని తెలియజేస్తూ, మరోసారి జవహర్ లాల్ నెహ్రూను స్మరించుకుంటూ నివాళు లర్పించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైద్యుల అంజన్ కుమార్, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీలు, రహేమత్ హుస్సేన్, సమాద్ నవాబ్, జిల్లా కాంగ్రెస్ బిసి.సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యం.డి.తాజ్, నాయకులు బొబ్బిలి విక్టర్, వంగల విద్యా సాగర్, పొరండ్ల రమేష్ పాల్గొన్నారు.

## గ్రీన్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా అధికారులతో సమీక్ష

**జనగామ మే 27 (ప్రజామంటలు):** గ్రీన్ యాక్షన్ ప్లాన్‌తో జిల్లా పచ్చదనం గా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



అబ్దుల్ హమీద్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యా యంలోని తన చాంబర్లో గ్రీన్ యాక్షన్ ప్లాన్ పై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రీన్ యాక్షన్ ప్లాన్ ద్వారా మొక్కలు విరివిగా నాటి పచ్చదనం వెల్లువలా కురిపించాలన్నారు. ఒక శాతంగా ఉన్న అడవులు 4శాతం కు చెట్లను పెంచాలన్నారు. ప్రతి ఒక మీటర్ కు మొక్క తప్పనిసరిగా ఉండాలని ఆ విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 7500 హెక్టార్లలో ఏడు కోట్ల మొక్కలు నాటవలసిన ఉందని అందుకు శాఖల వారీగా చెట్లు పెట్టే ప్రదేశాలను గుర్తించి నివేదికలు అందజేయాలన్నారు. ఇప్పటికే హరితహారం లో 31 లక్షల మొక్కలు లక్ష్యంగా పెట్టుకొని నర్సరీలలో 53 లక్షల మొక్కలు పెంచుతున్నామని తెలియజేశారు. ఏడు కోట్ల మొక్కలలో 1.5 కోట్ల మొక్కలు అటవీశాఖ లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు మిగిలిన 5.5 కోట్ల మొక్కల లో లో ప్రతి గ్రామ పంచాయతీకి రెండు లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టామన్నారు. ఎకరానికి నాలుగు వేల మొక్కల చొప్పున హెక్టారుకు పది వేలు మొక్కలు నాటవలసి ఉంటుందన్నారు. విద్యుత్ లైన్ల కింద కూడా ఎత్తుగా పెరగని మొక్కలను నాటవలసి ఉంటుందన్నారు. హరితహారం లక్ష్యాలతో పాటుగా గ్రీన్ యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను కూడా తప్పనిసరిగా సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డిఆర్డిఎ పిడి రామ్ రెడ్డి జిల్లా అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ రోజుకు చేరిన ఉచిత వేసవి కరాటే శిక్షణ

**జనగామ మే 27 (ప్రజామంటలు):** జపాన్ కరాటే





అసోసియేషన్ ఇండియా జనగామ శాఖ, జనగామ అమ్మ ఫౌండేషన్ సహకారంతో కరాటే మాస్టర్ కొయ్యడ రవి ఆద్వర్యంలో బతుకమ్మ కుంటలో కొనసాగుతున్న ఉచిత వేసవి కరాటే శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో 28వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 6:00 గంటలకు ప్రతి రోజు ప్రారంభమయ్యే శిక్షణలో 80 మందికి తగ్గకుండా విద్యార్థులు హాజరౌతున్నారు. శిక్షణ అనంతరం విద్యార్థులకు దాత సహకారంతో బలవర్ధకమైన ఆహారం పాటలు, నువ్వుల పట్టికలు యిస్తున్నారు. మెనూ వారానికి ఒకసారి మార్చుతూ ముందుకు పోతున్న ఈ కార్యక్రమానికి విశేషమైన ఆదరణ వస్తుంది. స్దానం ఉన్న పిల్లలతో పాటుగా కొంత మంది సుదూర గ్రామాల నుండి మేము సైతం అంటూ వస్తూ శిక్షణ పొందుతున్నారు. శుక్రవారం కార్యక్రమంలో కరాటే మాస్టర్ కొయ్యడ రవి తో పాటు జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి, టి.ఆర్.ఎస్. నాయకులు నారోజు రామేశ్వర చారి, జి.వై. గిరి పౌండేషన్ చైర్మన్ జి. కృష్ణ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా నువ్వుల లడ్డూలు, పాలు పంపిణి చేశారు.



## దళిత బంధు ద్వారా మంజూరైన కారు, ట్రాక్టర్ అందజేత

**బీర్పూర్ మే 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల నర్సింహుల పల్లె కి చెందిన పూడూరి రాజ్ కుమార్ కి దళిత బందు ద్వారా మంజూరైన కారు ను, సారంగాపూర్ మండల పెంబట్ల గ్రామానికి చెందిన కొలపాక లక్ష్మి రాజం కు దళిత బందు ద్వారా మంజూరైన ట్రాక్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బందు సమితి మెంబర్ కొలుముల రమణ, మండల రైతు బంధు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్, పాక్స్ ఛైర్మెన్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సుశీల్, మర్రిపెల్లి రాజేశం, రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డికి ఉపనయన ఆహ్వాన పత్రిక అందజేత

**ఆదిలాబాద్ మే 27 (ప్రజామంటలు):** ఆదిలాబాద్ బ్రాహ్మణ సమాజ్ మరియు వైదిక అర్చక, పురోహిత సంఘం వారు జూన్ 1 వ తేదీన ఆదిలాబాద్ శ్రీరామ్ మందిర్ లో నిర్వహిస్తున్న సామూహిక ఉపనయనాల



ఆహ్వాన పత్రికను గౌరవ పూర్వకముగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కి వారి నివాసంలో కలిసి అందజేయడం జరిగింది. మరియు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషోర్ కౌట్లేకర్, నిర్మల్ బ్రాహ్మణ ఎంప్లాయిస్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేశ్వర్ పాండే ని వారి నివాసంలో కలిసి అందచేసి వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఆదిలాబాద్ బ్రాహ్మణ సమాజ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ దండనాయక్, రఘు జోషి కార్యనిర్వాహక కార్యదర్శి, వైభవ్ దేశముఖ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి పుస్తే మెట్టెలు అందజేసిన గడ్డం నాగరాజు

**తిమ్మాపూర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేతుల అంజవ్వ-మల్లయ్య ల కూతురు రవళి వివాహం నిశ్చయించగా రెక్కాడితే గాని డొక్కాడలేని అంజవ్వ-మల్లయ్యలు గొల్లపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్



ను సంప్రదించగా ఆయన మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు ద్వారా పెళ్లి కూతురు రవళికు పుస్తే మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నాగరాజు కు మరియు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, నీలం రాంరెడ్డి, బూత్ అధ్యక్షులు 1వ వార్డ్ సభ్యులు బండి స్వామి, గడ్డం మహేందర్, మంచికట్ల శృతేష్, పోలం చందు, మారం శివ, వేల్పుల అరవింద్, మల్లేష్, మల్లెతుల కనుకయ్య, పోసయ్య, శ్రీనివాస్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో యువతి మృతి

**ఆదిలాబాద్ మే 27 (ప్రజామంటలు):** జిల్లాలో పరువు హత్య కలకలం రేపుతోంది. నార్నూర్ మండలం నాగల్ కొండ అనే గ్రామానికి చెందిన పవార్ రాజేశ్వరి (21) అనే యువతి అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు కొన్నాళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వేరే మతానికి చెందిన వ్యక్తితో ప్రేమ ఏంటని తల్లిదండ్రులు వారించినా ససేమిరా అంది. ఈ



కుటుంబాల మధ్య ఇదే విషయంలో కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. అయితే ఉదయం రక్తపు మడుగులో పడి ఉన్న రాజేశ్వరి మృతి చెందిన విషయం తెలుసుకుని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. యువతి గొంతుపై గాయమై తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు పోలీసులు. యువతి తల్లి దండ్రులు ఆత్మహత్య చేసుకుందని చెబుతుండగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఆమె మృతి పై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది.

# కెసిఆర్ వ్యూహాత్మక తప్పిదాలు !



మూడు నెలల వ్యవధితో తెలంగాణలో రెండు ముఖ్య కార్యక్రమాలు జరిగాయి. అవి రెండూ ప్రధాని మోడీ పర్యటనకు సంబంధించినవే. రెండు కార్యక్రమాలు కూడా హైదరాబాద్‌లో జరిగినవే. అంతేగాకుండా రెండు కార్యక్రమాలు కూడా అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఉన్నవే. ఇందులో ఒకటి ఇక్రిశాట్ ఉత్సవాలకు సంబం ధించినది కాగా..మరోటి ఐఎస్‌బి 20వ వత్సర వేడుకకు సంబంధించినది. ఈ రెండు కూడా హైదరాబాద్ లోనే ఉన్నవే. ఈ రెండు కార్యక్రమాల్లో ప్రధానితో వేదికను పంచుకోవడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫల మయ్యారు. అంటే రెండు కార్యక్రమాలకు కెసిఆర్ మొహం చాటేశారు. దీనివల్ల నష్టం జరిగింది మాత్రం కెసిఆర్‌కే. ఆయన ప్రధానితో వేదిక పంచుకోవడం వల్ల కెసిఆర్‌కే ప్రతిష్ట పెరిగేది. తెలంగాణ గురించి చెప్పుకునే అవకాశం ఉండేది. కానీ వీటిని ప్రశాంత్ కిషోర్ సలహాలతో దూరం చేసుకున్నారు. రాజ్యాంగ పరంగా ప్రధానితో సిఎంలు భేటీ కావాల్సిందే. రాజకీయాలు వేరు...రాష్ట్ర,కేంద్రాల సంబంధాలు వేరు. ప్రధాని మోడీ తీరును తిట్టడానికి రాజకీయవేదికలు ఉండనే ఉన్నాయి. ఆ కోణంలో చూడకుండా కేవలం మొహం చాటేయడం ద్వారా కెసిఆర్ తనకున్న ప్రతిష్టను దిగజార్చుకున్నారనే చెప్పాలి. జగన్‌తో దావోస్‌లో కెటిఆర్ మొహం చాటేయలేదు. ఎపితో తెలంగాణకు విభేదాలున్నా వాటిని పక్కన పెట్టి కెటిఆర్ హుందాగా జగన్‌తో భేటీ అయ్యారు. రాజకీయాల్లో విభేదాలు సహజం. అయినంత మాత్రాన మాట్లాడుకోక పోవడం మంచిది కాదు. ప్రధానిని కలసినప్పుడు వేదిక మీదుగానే తెలంగాణ సమస్యలను ఏకరువు పెట్టేలా ప్రస్తావన చేసి ప్రధాని మోడీని ఇరుకున పెట్టే అవకాశం తీసుకుని ఉండాలి. ప్రశాంత్ కిషోర్ వ్యవహారం చూస్తుంటే ఆయన బంధాలను కలిపే బదులు తెంచేలా ఉన్నారు. రాజకీయ పార్టీల మధ్యచిచ్చు పెట్టేలా సలహాలు ఉన్నాయి. పికె సలహాలతో కేంద్రంపై దాడి చేస్తున్న కెసిఆర్..దాదాపుగా ప్రధానితో సంబంధాలను తెలంచు కున్నారు. దీంతో రాజకీయంగా కూడా పెద్దగా ఫలితం ఉ ఒడకపోవచ్చు. ఈ క్రమంలోనే కెసిఆర్ ప్రధాని కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. కనీసం ఆయనకు స్వాగతం పలికే విషయంలోనైనా రాజకీయాలు చొప్పించకుండా ఉండివుంటే బాగుండేది. ఇక్రిశాట్ కార్యక్రమంతో పాటు, ఐఎస్‌బి కార్యక్రమాలకు కెసిఆర్ హాజరై ఉంటే బాగుండేది. కర్నాటకలో దేవేగౌడతో సమావేశం వల్ల రాజకీయంగా పెద్దగా ఉ పయోగ పడేదది ఏమీ లేదు. కర్నాటకలో అది వాడిన పువ్వు. వారికి రాజకీయంగా పెద్దగా ప్రభ కూడా లేదు. ఈ కార్యక్రమాన్ని అనివార్యంగా పెట్టుకుని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు దాదాపుగా ప్రధాని పర్యటనకు డుమ్మా కొట్టారు. ఈ సమయంలోనే రాజకీయ వ్యవహారల కోసం కర్నాటకకు వెళ్లడం ఎంతవరకు సబబో ఆలోచించుకోవాలి. ఈ మధ్య ఢిల్లీకి వెళ్లినప్పుడే గురువారం దాకా అక్కడే ఉ ఒడిపోతారన్న ఊహాగానాలు వచ్చాయి. కానీ హైదరాబాద్‌కు వచ్చి ప్రధాని వచ్చే రోజున కర్నాటకకు వెళ్లడం అన్నది కావాలని చేస్తున్న పనిగా ప్రతి ఒక్కరికీ తెలిసింది. ఐఎస్‌బి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎందుకు భాగం కాలేదో ఆయనకే తెలియాలి. ప్రతిష్టాత్మకమైన బిజినెస్ స్కూల్‌కు ఇరవయ్యేళ్లు నిండిన సందర్భంలో జరిగే వేడుకలో రాష్ట్ర ప్రాతినిధ్యం ఉండడం సముచితంగా ఉండేది. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ఉండగా, ఆయన ప్రత్యేకమైన చొరవ కారణంగా హైదరాబాద్‌లో ఐఎస్‌బి స్థాపన సాధ్యమైంది. దాని ప్రారంభోత్సవానికి అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి హాజరయ్యారు. ఇప్పుడు జరిగిన ద్విదశాబ్ది కార్యక్రమంలో సంస్థ స్థాపనలో కీలకపాత్ర వహించిన చంద్రబాబునాయుడు, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రశేఖరరావు ఇద్దరూ పాల్గొని ఉంటే సముచితం గా ఉ ఒడేది. నిజానికి చంద్రబాబుకు ఆహ్వానం పలికి ఉంటే సంస్థ ప్రతిష్ట పెరిగి ఉండేది. భారత ప్రధానికి ఎదురుపడ కూడనంత పరిస్థితి నెలకొని ఉండడం కెసిఆర్ కావాలని కొని తెచ్చుకున్నదే తప్ప మరోటికాదు. ఇద్దరూ వేరువేరు రాజకీయ పార్టీలకు చెందినప్పుడు, రాజకీయ పొరపొచ్చాలు వచ్చినప్పుడు అధికారిక కార్యక్రమాల్లో దాని ప్రభావం ఉండరాదు. అది వ్యక్తిగత స్థాయికి చేరకూడదు. అధికార స్థాయికి ఇది మంచిది కాదు. రేపు కెసిఆర్ ప్రధాని అయితే పరిస్థితి ఇలాంటిదే వస్తే ఎలాగుంటుందో ఆలోచించాలి. రాజ్ఈయంగ వ్యవస్థలను అవమానించదల్చుకున్నారా చెప్పాలి. ఇలాంటిరాజకీయ మార్పులను కెసిఆర్ కోరుకుంటున్నారా అన్నది కూడా చెప్పాలి. రాష్ట్ర గవర్నర్‌తో వ్యవహరించిన పద్ధతి అయినా, ప్రధానితో ఆడుతున్న దాగుడుమూతలైనా హుందాగా లేవన్నది తెలంగాణ ముఖ్యమంత్రి గ్రహించాలి. జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలనుకుంటున్న కెసిఆర్ రాజకీయంగా ఎంత నిక్కచ్చిగా అయినా ఉ ఒడవచ్చు. కానీ, అధికారిక కర్తవ్య నిర్వహణలో అది ప్రతిఫలించకూడదు. ఐఎస్‌బి విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి కెసిఆర్ వేదికను ఉపయోగించుకోవాల్సింది. ఇక్రిశాట్లో కూడా వేదిక పంచుకుని తెలంగాణ వ్యవసాయం గురించి మాట్లాడి ఉ ఒడాల్సింది. తెలంగాణలో వ్యవసాయం, ఐటి అభివృద్ధి గురించి మాట్లాడి ఉండాల్సింది. అలాగే కేంద్రం ఓలా సహకరిస్తే..ఇంకెంత ముందుకు వెళ్లేవాళ్లమో చెప్పాల్సి ఉంది. ఇవన్నీ కూడా నిర్మొహమాటంగా మాట్లాడాల్సి ఉంది. కానీ పికె సలహాలతో రాజకీయం చేయడం కన్నా వ్యూహాత్మక రాజకీయాలు నెరపాలి. సిఎం కెసిఆర్ ఇప్పటికైనా తన పంథాను మార్చుకుంటేనే మంచిది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అయినా, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠ గడించిన సంస్థలో ఉదాత్తమైన విషయాలు ప్రస్తావిస్తూనే కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి గురించి, కేంద్రా రాష్ట్రాల సంబంధాల గురించి ప్రస్తావించి ఉంటే బాగుండేది. హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లి అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. విమానాశ్రయంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వాగతం ఇవ్వకపోయినా, ఆ తరువాత జరిగిన సభలో ప్రధాని సమక్షంలోనే ద్రవిడ అభివృద్ధి విధానం గురించి, కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇవ్వకపోవడం గురించి, నీట్ రద్దు గురించి మొహమాటం లేకుండా మాట్లాడారు. అలాంటి వైఖరే సమర్థనీయం.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# స్నేహం

నదీలోనున్న మొసలికి ,నదిఒడ్డున చెట్టుపైనున్న కోతికి మంచి స్నేహం ఏర్పడింది .

" కోతి మిత్రమా నాకు మామిడి పండ్లు అంటే చాలా ఇష్టం."

"ఇక్కడ మామిడి చెట్లు ఉంటే నేను కొసి తెచ్చేదాన్ని" అంది కోతి.

"ఈనదికి ఆ పక్క గట్టున మామిడి తోట వుంది. కానీ అక్కడ కోతులు లేవు " .

" నేనున్నానుకదా, నన్ను తీసుకెళు ళ్ళు. నీకు కావలసినన్ని మామిడి పండ్లు కోసిస్తాను . నేనూ మామిడి పండ్లు తింటాను" అంది కోతి.

కోతి మొసలిపై ఎక్కి కూర్చొనగానే నెమ్మదిగా వెళ్ళసాగింది

నది మధ్యలోనికి వచ్చినప్పుడు పెద్ద మొసలి వచ్చి" ఏయ్ మొసలి, నాకు కోతి గుండెకాయ తినాలని చాలారోజులుగా అనుకొంటున్నాను నాకు ఆ కోతిని ఇచ్చివేళ్ళు " అంది .ఎలాగైనా కోతిని కాపాడాలనుకొంది ఆ సమయాన అమ్మ చెప్పిన మొసలి – కోతి గుండెకాయ నీతి కథ గుర్తుకువచ్చింది .

"మొసలి అక్కా , నాకూ కోతి గుండెకాయ అంటే చాలా ఇష్టం,ఇద్దరం కలసి తింటాం" అంది

"అలాగేలే ఇక్కడే తిందాము"

" అక్కా చిన్న సమస్య వచ్చింది"



" ఏమిటి "

" ఈ పిచ్చి కోతి తన గుండెకాయను చెట్టు తొర్రలో ఉంచిన సంగతి ఇప్పుడు చెప్పింది .అందుకే మరలా మామిడి తోటవున్నఆ ఒడ్డుకు తీసుకెళ్తున్నాను "

"సరే ఇద్దరం వెల్దాము "అంది ఆ మొసలి వెనుకనే పెద్దమొసలి నదిఒడ్డుకు వచ్చింది

" నీ గుండెకాయను తీసుకునిరా" అంటూ చెప్పినతరువాత పారిపో అన్నట్టుగా పెద్దమొసలికి తెలీకుండా సైగ చేసింది .

మొసలి మాటల్లోని అర్థాన్ని,సైగను గ్రహించింది. స్నేహితురాలైన మొసలికి మనసులో కృతజ్ఞతలు చెప్పుకొని అక్కడున్న మామిడి చెట్టుపైకి ఎక్కింది కోతి .

– ఓట్ర ప్రకాష్ రావు
తిరుత్తణి, 09787446026

# ఉజ్వల భవిష్యత్తుకు మరిన్ని నిర్మాణాత్మక పునాదులు

- దావోస్ పర్యటనలో ఏపీకి చక్కటి ఫలితాలు
- అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్,డబ్ల్యూఈఎఫ్‌తో ఒప్పందం
- కర్బన రహిత ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు
- భారీగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు
- తొలిసారిగా ఏపీలో ఆర్సెలర్ మిట్టల్ పెట్టుబడులు
- అదానీ, గ్రీన్‌కో, అరబిందోలతో రూ.1.25 లక్షల కోట్ల ఎంఓయూలు
- మచిలీపట్నంలో గ్రీన్ ఎనర్జీ ఎస్ఈజెడ్
- హై ఎండ్ టెక్నాలజీ హబ్‌గా విశాఖ
- యూనికార్న్ స్టార్టప్స్‌కూ వేదికగా వైజాగ్
- జగన్ దావోస్ పర్యటపై ప్రభుత్వం వివరణ

అమరావతి,మే27 : దావోస్ వేదికపై వైద్యం, ఆరోగ్యం, విద్యా తదితర రంగాల్లో రాష్ట్రం తరఫున ప్రగతివాణి వినిపించడంలో సిఎం జగన్ కృతకృత్యులయ్యారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశం సందర్భంగా రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు మరిన్ని నిర్మాణాత్మక పునాదులు పడ్డాయి. అభివృద్ధిని పర్యారణ హితాన్ని సమతుల్యం చేసుకుంటూ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని శక్తివంతంగా నిలిపేందుకు దావోస్‌వేదికగా ముఖ్యమంత్రి వైయస్.జగన్ నేతృత్వం లో రాష్ట్రం చక్కటి ఫలితాలను సాధించింది. రేపటి ప్రపంచంతో పోటీపడుతూ, సుస్థిర ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు దావోస్ వేదికను రాష్ట్రం వినియోగించుకుంది. విఖ్యాత కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. నాలుగోతరం పారిశ్రామికీకరణకు మూలకేంద్రంగా రాష్ట్రాన్ని మార్చేందుకు అవసరమైన గ్రీన్ ఎనర్జీకి సంబంధించే రూ. 1,25,000 కోట్ల పెట్టబడులపై అదానీ, గ్రీన్‌కో, అరబిందోలతో ఒప్పందం కుదుర్చుకుంది. పంప్‌డ్ స్టోరేజీ లాంటి వినూత్న విధానాలతో మొత్తంగా 27,700 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ రాష్ట్రంలోకి అందుబాటులోకి రాబోతోంది. గ్రీన్‌కోతో కలిసి తాము ప్రపంచం లోనే తొలిసారిగా గ్రీన్ ఎనర్జీపై ఏపీలో పెట్టుబడులు పెడుతున్నట్టు, ఈ పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నట్టు ప్రపంచ ప్రసిద్ధ కంపెనీ ఆర్సెలర్ మిట్టల్ ప్రకటించింది. ముఖ్యమంత్రి .జగన్ సమక్షంలోనే సంస్థ సీఈఓ ఆదిత్య మిట్టల్ ఈ ప్రకటన చేశారు. ఏపీలో పారిశ్రామిక విధానాలు చాలా సానుకూలంగా ఉన్నాయని ప్రశంసించారు. స్టీల్‌తోపాటు, ఎనర్జీ, నిర్మాణ, మైనింగ్, రవాణా, ప్యాకేజింగ్ తదితర రంగాల్లో ఉన్న ఆర్సెలర్ మిట్టల్ గ్రూపుకు వార్షిక ఆదాయం76.571 బిలియన్ డాలర్లు. ఈ కంపెనీ రాష్ట్రంలోకి అందులోనూ తొలిసారిగా గ్రీన్ ఎనర్జీకి వేదికగా చేసుకుంది. కొత్త తరం ఇంధనాలు హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తుల పైనా దావోస్‌లో ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిపెట్టారు. కర్బన రహిత పారిశ్రామికీకరణకు ఏపీ కేంద్రంగా నిలుస్తోందని నీతి ఆయోగ్ సీఈఓ కితాబిచ్చారు. గ్రీన్ ఎనర్జీని వినియోగించుకుని పారిశ్రామిక ఉత్పత్తులు దిశగా మచిలీపట్నంలో ఒక ఎస్ఈజెడ్‌ను తీసుకురానుండడం దావోస్ ఫలితాల్లో ఒకటి. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఎస్ అర్బన్ డెవలపర్స్ ప్రై వేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకుంది. గ్రీన్ ఎనర్జీని వినియో గించుకోవడంతోపాటు, అత్యాధునిక పద్ధతుల్లో ఉత్పత్తులు సాధించేందుకు వీలుగా ఈజోన్‌ను అభివృద్ధిచేస్తారు. కాలుష్యాన్ని తగ్గించుకోవడం, పర్యావరణ సమతుల్యతకు పెద్దపీట వేయడం, గ్రీన్ ఎనర్జీని వినియోగించుకోవడం, నాణ్యత పెంచుకోవడం, టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ ప్రపంచస్థాయి ఉత్పత్తులు సాధించేలా పరిశ్రమలకు తోడుగా నిలవడానికి అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వంలో దావోస్‌లో అడుగులు వేసింది. దీనికి సంబంధించి డబ్ల్యూఈఎఫ్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం డబ్ల్యూఈఎఫ్ నిర్వహించే అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులతో రాష్ట్రానికి మంచి అనుసంధానం ఏర్పడుతుంది. రాష్ట్రంలోని పారిశ్రామిక రంగానికి అత్యాధునికతను, కాలుష్యం లేని విధానాలను జోడించడానికి డబ్ల్యూఈఎఫ్ తగిన సహకారాన్ని అందిస్తుంది. రాష్ట్రంలోకి కొత్తగా 4 పోర్టులు వస్తున్న దృష్ట్యా పోర్టు ఆధారిత పారిశ్రామికీకరణపైనా కూడా దావోస్ సభలో సీఎం దృష్టిపెట్టారు.దస్సాల్ట్ సిస్టమ్స్, మిట్సుయి ఒ.ఎస్.కె.లైన్స్‌తోనూ జరిగిన చర్చల్లో సీఎం ఇవే అంశాలపై దృష్టిపెట్టారు. సముద్ర మార్గం ద్వారా రవాణాను మూడు రెట్లు పెంచే ఉద్దేశ్యంతో ఇదివరకే ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ పాలసీని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం. దీనికి సంబంధించిన వివరాలను వీరి ముందు ఉ ఒచింది. తాము త్వరలో కాకినాడలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్నట్లు మిట్సుయి ఒ.ఎస్.కె.లైన్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్, సీఈఓ తకీషి హషిమొటో ప్రకటించారు. సీఎం విజ్ఞప్తి మేరకు, లాజిస్టిక్ రంగాలపై దృష్టిపెడుతున్నామన్నారు. ప్రపంచం లోనే ఓడల ద్వారా అత్యధిక మొత్తంలో సరుకు రవాణా చేస్తున్న కంపెనీ ఇది. రాష్ట్రంలోనే అతిపెద్దనగరం, ప్రభుత్వం కార్యనిర్వాహక రాజధానిగా ఎంపికచేసుకున్న విశాఖపట్నంకు దావోస్‌వేదికగా ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు ముఖ్యమంత్రి గట్టిగా కృషిచేశారు. హై ఎండ్ టెక్నాలజీ వేదికగా విశాఖపట్టణాన్ని తీర్చిదిద్దు తున్నామని ప్రకటించారు. ఈ రంగంలో పెట్టబడులకు ఆహ్వానం పలికారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో కలిసి హై ఎండ్ టెక్నాలజీపై పాఠ్యప్రణాళిక రూపకల్పనలో భాగస్వామ్యానికి టెక్ మహీంద్ర అంగీకారం తెలిపింది. కంపెనీ కార్యకలాపాలను విస్తరించడంపైనా చర్చించారు. విశాఖపట్టణాన్ని మేజర్ టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పంతో ఉ న్నారని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రధాన కేంద్రంగా ఆయన విశాఖపట్నాన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నారని టెక్ మహీంద్ర సీఈఓ గుర్నాని సిఎం జగన్‌తో సమావేశం తర్వాత వెల్లడించారు. ఐబీఎం ఛైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణతోనూ ఇవే అంశాలను సీఎం చర్చించారు. ఐటీ రంగంలో కొత్తగా వస్తున్న ఆవిష్కరణలకు, ఆ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి అంశాలపై వీరితో ప్రధానంగా చర్చలు జరిగాయి.

# "నట పరిపాలనా సార్వ భౌముడు నందమూరి తారక రాముడు"

## మే 28... ఎన్టీఆర్ జయంతి

తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లో నే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలు గా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా పని చేశారు.



పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌ ముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 33 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమి దేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే 27 న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్. ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉ పాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు.

అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో 'మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు.1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపిం చాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయా లు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చా రు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్ల లో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదా యం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చుడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగు దేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరు ద్ధరణ ఉ ద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్య మంత్రి అయినారు.

ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితా లను ప్రసాదించారు. విడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దు పరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు లో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బావర్చి బిర్యానీలో బల్లి

**కార్పోరేటర్ రవిచారికి చేదు అనుభవం**
**పోలీసులకు ఫిర్యాదు...హోటల్‌కు నోటీసులు**

హైదరాబాద్,మే27: బావర్చి బిర్యానీ ఇప్పుడు వార్తల్లో నిలిచింది. బిర్యానీకి పెట్టింది పేరైన.. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బావర్చి హోటల్‌పై ఫిర్యాదు నమోదైంది. బావర్చి నుంచి తెచ్చుకున్న బిర్యానీ పార్శిల్‌లో బల్లి రావటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బావర్చి బిర్యానీలో బల్లి.. సగం తిన్నాక చూసుకున్న కార్పొరేటర్?.. ఖంగుతిన్నారు. ఇప్పుడు ఆ బావర్చి నుంచి తీసుకొచ్చిన బిర్యానీలో బల్లి రావటం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి.. బావర్చి హోటల్ నుంచి బిర్యానీ పార్శిల్ తెప్పించుకున్నారు. సగం వరకు తిన్న తర్వాత.. ప్లేట్‌లో ఏదో తేడాగా ఓ ఆకారం కనిపించింది. తినటం ఆపేసి.. ఏంటా అని పరికించి చూసిన రవిచారి ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఎందుకంటే.. అది అచ్చంగా బల్లి. అంతవరకు ఎంతో ఇష్టంగా ఆరగించిన బిర్యానీలో బల్లి కనిపించటంతో.. కడుపులో మొత్తం తిప్పినట్టైంది. వెంటనే.. ప్లేట్‌లో ఉన్న ఆ చనిపోయిన బల్లిని వీడియో తీసిన కార్పొరేటర్ . చిక్కడపల్లి పోలీసులు, జీహెచ్ఎంసీ ఫుడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రవిచారి ఫిర్యాదుతో.. పోలీసులు, అధికారులు హోటల్‌కు చేరుకుని వంటగదిని తనిఖీ చేశారు. బిర్యానీ ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు.. నమూనాలను పరీక్ష నిమిత్తం నాచారం ఫుడ్ కంట్రోల్ ల్యాబ్‌కు పంపించారు. బావర్చి హోటల్‌కు షోకాజు నోటీసులు జారీ చేశారు.

# బహుజన పాటల అగ్గి రవ్వ కానుగంటి వెంకటేశం

స్వచ్ఛమైన పాటల ఊటల జలపాతం నుండి ఉబికివచ్చిన కళా కెరటం,సమాజ మార్పు కోసం నిత్యం పరితపించే ఓ సాహిత్య సృజనశీలి, పాత్రకు ప్రాణం పోస్తూ నటనలో జీవిస్తూ నాటక రంగంలో ఓ కలికి తురాయి. మూడు దశాబ్దాల అనుభవంతో కళారంగ ప్రవాహంలో ఖ్యాతినొందిన బహుజన పాటల అగ్గి రవ్వ, గాయకులు, కవి నటులు కానుగంటి వెంకటేశం.











నైజాం కాలంలో జమీందారుల ఆగడాలలో నలిగిపోయిన పల్లెటూరు వడిచెర్ల. జనగామకు కడవెండికి మధ్యలో ఉండి అనేక గాయాల గుర్తులతో కాలం వెళ్లదీస్తున్న సమయంలో డెబ్బైయవ దశకంలో పుట్టిన వెంకటేష్ అనాటి యక్షగానాల సొగసు, పీరీల దరువు, చిర్రగోనెల చిందులు తెలుసు. అందుకే అతని పాటల రచన, గానంలో పరిణతి చెందిన శైలి ఉంటుంది.

ప్రాథమిక విద్యాభ్యాసం పుట్టిన ఊరు జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం వడిచెర్ల గ్రామంలో జరుగగా సెకండరీ స్థాయి విద్య పక్కనే ఉన్న నవాబుపేట గ్రామంలో పూర్తి చేశాడు. పాఠశాలలో ప్రతి కార్యక్రమంలో అతని ఆటపాటల సందడి ఉండేది. ప్రకృతి మీద సామాజిక అంశాలపైన చక్కటి హావభావాలతో పాడేవాడు. యువకుని దశలో అదే గ్రామానికి చెందిన ప్రముఖ కవి గాయకుడు ఉపాధ్యాయుడు జోగు అంజయ్యతో కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రధాన పాత్రలు పోషించారు. బుర్రకథలు, నాటికలు, పాటలు ఇలా అన్నింటిలో ప్రవేశం కలిగి మంచి కళాకారుడిగా ప్రావీణ్యం సంపాదించారు. జనగామలో కాలేజీ విద్య అనంతరం జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్ళారు. అతని కలంలో పల్లెపాటల ఇరుసు ఉంటుంది. అతని మాటలలో పల్లె మమకారం కనబడుతుంది. అతని జీవిత మూలాలలో స్వచ్ఛమైన పాటల కమ్మదనం ఉంది. ఏడుగురి సంతానంలో చివరి వాడే గాని ఎప్పుడూ తల్లిదండ్రులని గౌరవించేవాడు, ఎంతో ప్రేమతో చూసేవారు. కంజెర పట్టుకొని స్టేజీలపై నలుగురిలో పాడుతుంటే ఆశీర్వదించిన మురిపెము వారిది. చదువులోనూ ఘనుడే కాబట్టి అతని గానానికి ఆటంకాలు కలుగులేదు.

నృత్యాంజలి సోషల్ కల్చరల్ స్వచ్ఛంద సంస్థ లో ఉద్యోగం చేస్తూ 2003 లో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్విన్ సిటీస్ లో హెల్త్ మీద మొబైల్ వ్యాన్ రోజుకు మూడు చొప్పున మూడు నెలలు ప్రదర్శనలు నిర్విరామంగా ఇచ్చారు. అదే సంవత్సరం తెలంగాణలో ఉన్న సింగరేణి కాలరీస్ కార్మికులకి అన్ని ప్రాంతాలలో హెల్త్ పై మొబైల్ వ్యాన్ తో అవేర్ నెస్ ప్రోగ్రాంలు మూడు నెలల పాటు చేశారు. ఇదే సంస్థ ద్వారా హెల్త్ పై 2005లో మన కోసం నాలుగు పాటలు, 2006 లో మీ కోసం మూడు పాటలు రెండు వీడియో ఆల్బమ్స్ కి పాటలు రాసి, పాడి, రెండింటిలో ఒక్కొక్క పాట లీడింగ్ చేస్తూ మరి నటించారు.వేదికల పై చైతన్యవంతమైన పాటలు పాడారు.

మన కోసం ఆల్బమ్ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టెలి ఫిలిం మూడు నంది అవార్డులు వైజాగ్ లో అందుకున్నారు.డాక్యుమెంటరీ షాట్ ఫిలింలలో నటించారు. హెల్త్ మీద పదిహేను పాటలు రాశారు. 2005లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన సర్వీసుల శాఖ యువజనోత్సవాలలో బెస్ట్ లిరిసిస్ట్ అవార్డు 5000/- నగదు మెమెంటో, సర్టిఫికేట్ తీసుకున్నారు. 2005లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యువజన సర్వీసుల శాఖ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు హన్మకొండ ఆర్ట్స్ కళాశాల లో నిర్వహించారు. అందులో టీమ్ తో పాల్గొన్నారు. 2008 లో సత్యం కంప్యూటర్స్, జె.న్.టి.యు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో యంటెక్, బిటెక్, ఇరవై అయిదు కాలేజీల విద్యార్థులకు హెల్త్ , లైఫ్ స్కిల్స్ మీద సెన్సటైజేషన్ ప్రోగ్రాంలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు అవేర్నెస్ ప్రోగ్రాం రాజమండ్రిలోను, రాజమండ్రి సెంట్రల్ జైలు ఖైదీలకు అవేర్నెస్ కార్యక్రమంలోను, స్పందించే హృదయం ఈ టివి 2 ప్రోగ్రామ్, ఎం.ఆర్.ఎఫ్ టైర్ కంపెనీ అవేర్నెస్ ప్రోగ్రాం రామచంద్రపురం ఇచ్చారు. ఐసిడిఎస్ తల్లిపాల వారోత్సవాలు అవేర్నెస్ ప్రోగ్రాం నాచారం, అవేర్నెస్ ప్రోగ్రాం పోలీసు డిపార్ట్మెంట్, పిటిసి అంబర్ పేటలో, అవేర్నెస్ ప్రోగ్రాం లైవ్ బోయినపల్లి మార్కెట్‌లో, స్కిట్ ప్రోగ్రామ్ కు గెస్ట్ గా బుద్ధదేవ్ భట్టాచార్య, నందితా దాస్ హీరోయిన్, పార్క్ హోటల్, కోల్ కతాలోను ప్రోగ్రామ్ ఇచ్చారు. జయశంకర్ యునివర్సిటీ విద్యార్థులకు సాంగ్ ప్రెజెంటేషన్, చీఫ్ గెస్ట్ గా లారాబుష్, జార్జిబుష్ 2006 రాజేందర్ నగర్ లో రైల్వే ఎలక్షన్ ప్రోగ్రాం చీఫ్ గెస్ట్ రాఘవయ్య పాల్గొన్న రైలు నిలయంలోను, 2008 లో కామన్ వెల్త్ నేషనల్ ప్రోగ్రాం, శ్రీకాకుళం తప్పట గుల్లు, పూణే, మహారాష్ట్ర, మిజోరాం, కేరళ మణిపూర్ రాష్ట్ర ఫోక్ ఆర్ట్స్ లో రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు సాంగ్ ప్రెజెంటేషన్, ఆర్ట్స్ కళాశాల వరంగల్ లో ప్రదర్శనలు ఇచ్చారు. బహుజన ఉద్యమాలతో పరిచయం కలిగి మళ్ళీ ప్రజల చైతన్యం కోసం పాటల ఉత్తేజంతో దూసుకపోతున్నాడు. వేదికలపై అతను పాడిన పాటలు ప్రత్యక్షంగా విని ఎందరో మహానుభావులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాన కళాకారుడిగా కొనసాగారు. అంబేద్కర్ పై పాడిన పాటలు తనకు ఎంతో సంతృప్తి ఇస్తాయని భావిస్తాడు. అంటరాని కులాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషికి ఆకర్షితుడై ఆయనపై అద్భుతమైన పాటలు రాసి పాడే స్థాయి చేరుకోవడానికి తను ఎంతో మదన పడ్డాడు. పేదరికం వెంటాడుతున్న కళాకారుడిగా మిగిలిపోవడం ఇష్టం లేక తన ఇద్దరు కూతుర్లు, సతీమణి ఇచ్చే మద్దతుతో ఇటీవల చేసిన పలు వీడియో పాటలు మంచి ప్రజాదరణ పొందాయి. డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నుండి ప్రశంసలు పొందాయి. బహుజనులు రాజ్యాధికారం దిశగా కదిలినప్పుడే తన కలలు నెరవేరినట్లని వెంకటేశం అంటున్న మాటలకు మనం మద్దతుగా నిలబడుదాము.

గుడికందుల కృష్ణ, 9440973305
ప్రజామంటలు రిపోర్టర్
జనగామ

## కార్మిక లోకాన్ని ఇక్కట్లకు గురి చేస్తున్న కేంద్రం

### ప్రైవేటీకరణతో రానున్న రోజుల్లో ఉద్యోగాలు దక్కవు

### కార్మికోత్సవ సభలో మండిపడ్డ మంత్రులు ఎర్రబెల్లి

### కెసిఆర్‌ను బీట్ చేసే మొనగాడు లేడన్న మంత్రి మల్లారెడ్డి

హన్మకొండ,మే27: కేంద్ర ప్రభుత్వం కార్మికులంటే చాలు వాళ్ళను ఇబ్బంది పెడుతుంది. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీవస్తే చాలా ఉద్యోగాలు వచ్చేవి...కాంగ్రెస్, బీజేపీ అవి మనకు దక్కకుండా తొక్కి పడేశాయి. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కార్మికులను నాశనం చేశాయి. బీజేపీ ప్రైవేటు వ్యవస్థను తీసుకువస్తుంది.. అన్నీ ప్రైవేటు పరం చేస్తున్నారు, దీని వల్ల రానున్న రోజుల్లో కార్మికులకు ఉద్యోగాలు రాకుండా పోతాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం వరంగల్ - హనుమకొండలో ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో తారా గా÷-దర్గ÷న్స్ లో జరిగిన కార్మికమాసోత్సవ సదస్సులో మంత్రులు మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, గెల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లకు కూడా ఉద్యోగాలు రాకుండా కేంద్రం అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. వ్యవసాయరంగాన్ని కేంద్ర ప్రభుత్వం నాశనం చేసిందని, నల్ల చట్టాలు తెచ్చి రైతులను నడ్డి విరవాలని చూసిందని, సీఎం కేసీఆర్ ఆ నల్ల చట్టాలను అడ్డుకున్నారని అన్నారు. రైతులు ఎదురు తిరిగే సరికి తప్పు ఒప్పుకొని మోదీ తోక ముడిచాడని అన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇచ్చే టూ వీలర్లలో వరంగల్, హనుమకొండ జిల్లాలకు పదివేల సైకిల్ మోటార్లను ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నా... సీఎం కేసీఆర్ కార్మిక పక్షపాతి....కార్మికుల సంక్షేమానికి నిజాయితీగా పని చేస్తున్న సీఎం దేశంలో కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కార్మికుల కోసం కేసీఆర్ చేపట్టిన బీమా వంటి అనేక పథకాలను మంత్రి ఎర్రబెల్లి వివరించారు. కార్మికులు అంతా సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. కేసీఆర్‌ను ఈ దేశానికి ప్రధానిని చేయాలని అమ్మవారిని మొక్కుకున్నానని ఆయన చెప్పారు. వరంగల్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక మాసోత్సవ సదస్సులో మంత్రి మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశాన్ని బీజేపీ నాశనం చేస్తోందని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. దొంగలు దేశాన్ని దోచుకుని విదేశాల్లో జల్సాలు చేస్తున్నారు. దేశంలో మాత్రం పేదలపై పన్నుల భారం మోపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదని తేల్చిచెప్పారు. విజయ దశమి తర్వాత దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పుతారని పేర్కొన్నారు. కేసీఆర్ ఈ దేశానికి ప్రధాని కావాలని మల్లారెడ్డి ఆకాంక్షించారు. దళిత బంధు అమలు చేయాలని బీజేపీ పాలిత రాష్ట్రాలకు మల్లారెడ్డి సవాల్ చేశారు. ఒక వేళ ఆ పథకాన్ని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. బీజేపీ అంటేనే జూటా పార్టీ అని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి విమర్శించారు. దేశాన్ని బీజేపీ ప్రభుత్వం నాశనం చేస్తోందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ దేశ్‌కీ నేత..ప్రధాని కావాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితబంధు అమలు చేస్తే నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా అని మంత్రి మల్లారెడ్డి బీజేపీ పాలిత రాష్ట్రాలకు సవాల్ విసిరారు. తెలంగాణను బీట్ చేసే మొగాడు ఎవరూ లేరు అంటూ కేసీఆర్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతివ్వాలని పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ నుంచి ఈ దేశానికి విముక్తి కల్పించాలని భద్రకాళీ అమ్మవారిని ప్రార్థించానని మల్లారెడ్డి తెలిపారు.శుక్రవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ సీఎం కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. బీజేపీ కౌరవుల నుంచి దేశానికి విముక్తి కల్పించాలని దేవుడిని కోరుకున్నట్టు తెలిపారు. కేసీఆర్‌ను ప్రధానిని చేయాలని భద్రకాళిని ప్రార్థించానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. దసరా రోజు భద్రకాళిని కేసీఆర్ దర్శించుకుంటారు. అమ్మవారికి మొక్కి దేశ రాజకీయాల కోసం బయల్దేరుతారని చెప్పారు. ఈ సందర్భంగా కార్మికుల కోసం చేపట్టిన కార్యక్రమాలను మంత్రి వివరించి వినయ్ భాస్కర్ ను అభినందించారు. ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రులు మల్లా రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు లు కార్మిక పక్షపాతులని అన్నారు.కార్మికులతో నే ఈ రాష్ట్రం, దేశం నిర్మితమైంది.కార్మికుల శ్రమ తోనే మనమంతా బాగున్నం.అందుకే సీఎం కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.ఆయా పథకాలు దేశంలో కూడా అమలు కావడం లేదన్నారు. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తున్నది. కార్మికులంతా కలిసి కట్టుగా ఉండాలన్నారు.

## కూతుళ్ళే కొడుకుళ్ళుగా పాడె మోసిన దుస్థితి



లేకపోగా, తప్పు సారి పరిస్థితులలో ఆయన కూతుళ్ళు పాడె మోయాలసిన దుస్థితి ఏర్పడింది. నా అన్న వారేవరు తోడు రాకపోగా, ఆడపిల్లలే, కొడుకులుగా నిలిచి తండ్రికి దహన సంస్కారాలు చేశారు. కుటుంబ పరిస్థితి తెలుసుకొని, జగిత్యాల శ్రీ సత్యసాయి "అభయ హస్తం" సభ్యులు రూ .21,000 నగదు, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు.

## ప్రవాసీ కార్మికుల సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలి

### ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ డిమాండ్






హైదరాబాద్ మే 28 (ప్రజా మంటలు) : జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామంలో గల్ఫ్ కార్మికుడి అంతిమయాత్రలో పాల్గన్న ప్రవాసీ మిత్ర సంస్థ నాయకులు గల్ఫ్ మఅతులకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలు డిమాండ్ చేస్తూ, ప్రదర్శన నిర్వహించారు. గత ఎమిది ఏళ్లలో విదేశాలలో అసువులు బాసిన 1,600 మంది తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలు కోరుతూ గ్రామ ప్రజలు, గల్ఫ్ వాపసీలు 'గల్ఫ్ జెఏసి' ఆధ్వర్యంలో ఒక గల్ఫ్ కార్మికుడి శవయాత్రలో ప్లకార్డులతో, పాల్గన్న సంఘటన జగిత్యాల జిల్లా సంచలనం సఅష్టించింది.

వాల్గొండ కు చెందిన గుంటి బర్నబ్బ (42) ఇటీవల యూఏఈ రాజధాని అబుదాబిలో గుండెపోటుతో మఅతి చెందాడు. అబుదాబి నుండి మఅతదేహాన్ని స్వదేశానికి తెప్పించడానికి ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ కఅషి చేసింది. సహచర కార్మికుడు గజ్జి శంకర్ అబుదాబి నుండి శవపేటికతో పాటు వచ్చారు. హైదరాబాద్ ఏర్ పోర్టు నుండి వాల్గొండ వరకు శవపేటిక రవాణాకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్సు సౌకర్యం కల్పించింది. మఅతుడికి భార్య అమఅత, కుమారులు అజయ్, హర్షవర్ధన్ ఉన్నారు.

. కొంద మఅతదేహాలకు గల్ఫ్ దేశాలలోనే అంత్యక్రియలు జరిగాయి" అు జగిత్యాల జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ ప్రవాసీ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రతి సంవత్సరం రూ. 500 కోట్లు కేటాయించాలు, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు (గల్ఫ్ బోర్డు) ఏర్పాటు చేయాలు ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల , గల్ఫ్ జెఏసి కన్వీనర్ గుగ్గిల్ల రవిగౌడ్ కోరారు.

## రోహిణికార్తెతో మండుతున్న ఎండలు

### అప్పుడే అడగుంటుతున్న భూగర్భ జలాలు

### ఆకాశంకేసి చూస్తున్న అన్నదాతలు

కరీంనగర్,మే27: రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఎండలు మరింత తీవ్రమయ్యాయి. ఎండ 40 డిగ్రీల సెల్సియస్ నమోదవుతున్న దాని తీవ్రతమాత్రం 45 నుంచి 48 సెల్సియస్ ఉన్నప్పటి ప్రభావం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంటున్నది రోహిణికార్తె వచ్చేసరికి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.

నైరుతీ రుతుపవనాలు అండమాన్ దీవులకు వచ్చి ఆ తర్వాత కదలిక లేకపోవడంతో కేరళకు చేరడానికి ఎన్ని రోజులు పడుతుందో ఆ తర్వాత అవి దేశవ్యాప్తంగా ఎప్పుడు విస్తరిస్తాయో ఇప్పుడిప్పుడే తెలియడం లేదు. దీంతో రాబోయే రోజుల్లో నీటి కటకట తప్పకపోవచ్చని అంటున్నారు. రోజురోజుకు భూగర్భ జలాలు పడిపోతుండడంతో బోరుబావులన్నీ వట్టిపోతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోయి ప్రజలు ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకోవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. జిల్లాలోని పలు మండలాల్లో భూగర్భజలాల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. భూగర్భజలాలు పడిపోవడంతో అక్కడ బోరుబావులు కూడా ఎండిపోతున్నాయి. వరి కోతలు పూర్తయినా భూగర్భజలాలు గతేడాదికన్నా మరింత లోతుకు వెళ్లడం జిల్లాలో భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం అవుతోంది. ఎండలు మరింత పెరగడంతో భూగర్భ జలాలు వచ్చే 15 రోజుల్లో గరిష్ట స్థాయికి పడిపోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి సమస్యలు ఉత్పన్నమవు తాయని పేర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బోరుబావుల కింద సేద్యం చేసేవారు వరినార్లు పోసుకోవ డానికి ఆలస్యం అవుతుందని భావిస్తున్నారు. మృగశిర ప్రారంభం తర్వాత వర్షాలు కురిస్తేనే భూగర్భ జలాలు పెరిగి నార్లు పోసుకోవడానికి వీలవుతుంది. మిషన్ భగీరథ ఉన్న గ్రామాల్లో సమస్య తీవ్రత పెద్దగా లేకపోయినా ఆ పథకం పూర్తికాని జనావాసాల్లో, మరమ్మతులు జరుగుతున్న గ్రామాల్లో ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రధానంగా పట్టణ, మండల కేంద్రాల్లో బోరుబావులు వినియోగించుకునేవారు నీటి తీవ్రతను ఎక్కువగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరో వారంపది రోజుల వరకు వేచిచూడక తప్పదని రైతులు అంటున్నారు.

## లద్దాఖ్‌లో ఘోర ప్రమాదం

### నదిలో పడ్డ ఆర్మీ ట్రక్.. ఏడుగురు జవాన్ల మృతి

శ్రీనగర్,మే27: లద్దాఖ్‌లో ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్లు ప్రయాణిస్తున్న ఆర్మీ వాహనం అదుపు తప్పి, లద్దాఖ్‌లోని ష్యోక్ నదిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు జవాన్లు మృతి చెందారు. మిగతా జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. 'పర్తాపూర్ క్యాంప్ నుంచి 26 మంది జవాన్లు వాహనంలో బయల్దేరారు. ష్యోక్ నది దగ్గర ఆ వాహనం స్కిడ్ అయి.. నదిలో పడిపోయింది. ఏడుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మిగతా జవాన్లు గాయాల పాలయ్యారు' అని ఆర్మీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనలో గాయపడ్డ జవాన్లను ఆర్మీ ఫీల్డ్ ఆస్పత్రికి తరలించామని ఆర్మీ పేర్కొంది. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు ఆర్మీ పేర్కొంది. తీవ్రంగా గాయపడి, ఇబ్బందులున్న వారిని ఎయిర్ అంబులెన్స్‌లో వెస్టర్న్ కమాండ్‌కు తరలిస్తామని ఆర్మీ పేర్కొంది.

## మనూ రెస్టారెంట్‌లో భారీగా మంటలు

వరంగల్,మే27: వరంగల్ చౌరస్తాలోని ఓ రెస్టారెంట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. నగరంలోని మను ఫుడ్ రెస్టారెంట్‌లో శుక్రవారం ఉదయం మంటలు అంటుకున్నాయి. క్రమంగా అవి రెస్టారెంట్ మొత్తానికి విస్తరించాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ ప్రమాదం లో రెస్టారెంట్‌తోపాటు మూడు షాపులు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగనప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వల్పంగా పెరిగిన కరోనా కేసులు

న్యూఢిల్లీ,మే27: దేశంలో కరోనా కేసులు స్వల్పంగా పెరిగాయి. గురువారం 2628 కేసులు నమోదవగా, శుక్రవారం 2710 మందికి పాజిటివ్ వచ్చింది. దీంతో మొత్తం కేసులు 4,31,47,530కు చేరాయి. ఇందులో 4,26,07,177 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకోగా, 5,24,539 మంది మరణించారు. మరో 15,814 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కాగా, గత 24 గంటల్లో 14 మంది మృతిచెందగా, 2296 మంది డిశ్చార్జీ అయ్యారని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. మొత్తం కేసుల్లో 0.04 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని తెలిపింది.

## కెసిఆర్‌ది ఉద్యమ కుటుంబం

### తెలంగాణ పథకాలతోనే బిసిలకు న్యాయం: గంగుల

హైదరాబాద్,మే27: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న అనేక పథకాల వల్లనే బీసీలు సగర్వంగా జీవిస్తున్నారని బిసి,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబంపై ప్రధాన మంత్రి మోదీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఈ మేరకు శుక్రవారం టీఆర్ఎస్ ఎల్పీలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం ఉద్యమంలో ఉన్న కుటుంబమని అన్నారు. కేసీఆర్ కుటుంబం వల్లే బీసీలు తెలంగాణలో సగర్వంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.19 బీసీ గురుకులాల నుండి 281కి పెంచి 1,50,000 మంది బీసీ బిడ్డల్ని చదువిపిస్తున్న ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు.52 ఇంచుల ప్రధాని చాతి ఎందుకు బీసీలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.బీసీ మంత్రిత్వశాఖ, బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు, బీసీ జనగణన ఎందుకు చేయడం లేదన్నారు.హైదరాబాద్ కు వచ్చిన ప్రతిసారి విమర్శించడం తప్ప ప్రధాని తెలంగాణకు ఇచ్చింది ఏమిలేదన్నారు.మా మౌనాన్ని అసమర్థతగా భావించవద్దని హితవు చెప్పారు.

## పార్టీ ద్రోహులకు బుద్ధి చెప్పాల్సిందే

### మీడియా సమావేశంలో మాజీమంత్రి తుమ్మల

ఖమ్మం,మే27: పార్టీలో ఉండి పార్టీకి ద్రోహం చేసే వారికి చెంపపెట్టులా నీతిని, ధర్మాన్ని గెలిపించాలని కార్యకర్తలకు మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ముత్తగూడెంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాలేరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే పెద్ద పాలేరులా పనిచేస్తానని చెప్పానని అన్నారు. 70 ఏళ్లుగా లేని అభివృద్ధిని మూడేళ్లలో సాధించి పాలేరు తలరాత మార్చానని తెలిపారు. పదిమందికి సాయం చేసేలా పాలేరుని అభివృద్ధి చేశామన్నారు.భక్త రామదాసు ప్రాజెక్టుతో భూముల రేట్లు పెరిగాయని చెప్పారు.గతంలో 5 లక్షలు లేని ఎకరం భూమి ఈరోజు 40 లక్షలకు పైగా ఉందన్నారు.సాగునీరు రహదారులతో పాలేరు నియోజకవర్గం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.పాలేరు అభివృద్ధిని ఓర్వలేని కొన్ని శక్తులు ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచాయని మండిపడ్డారు. పాలేరు ప్రజల ప్రేమాభిమానాలతో మళ్లీ ఇక్కడే ప్రజాసేవకు అంకితం అవుతానని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## పోలీస్ ఉద్యోగార్థులకు గ్రౌండ్స్

కామారెడ్డి,మే27: పోలీసు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతకు కాలేజ్ గ్రౌండ్‌ను సిద్ధం చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఇటీవల ఆయన దోమకొండ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను తనిఖీ చేశారు. అనంతరం కాలేజీ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్ఎలెప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. యువత పోలీసు ఉద్యోగాల కోసం గ్రౌండ్‌లో రన్నింగ్ గ్రౌండ్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పించాలని సర్పంచ్ నల్లపు అంజలికి సూచించారు. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువతకు గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.

## చెరువుల సమీపంలో మొక్కల పెంపకం

కరీంనగర్,మే27: ప్రతి మండలంలో రెండు చొప్పున జిల్లాలో 30 చెరువుల వద్ద స్థలాలను గుర్తించి బహుళస్థాయి మొక్కలను నాటేలా ఇరిగేషన్ అధికారులు, మండల స్థాయి హరితహారం కమిటీ ప్రణాళిక లను రూపొందించాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ కలెక్టర్ అన్నారు. చెరువు పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించాలని, రోడ్ల వెంట బహుళస్థాయి మొక్కలను నాటాలని, ఎల్ఎండితోపాటు జిల్లాలోని ఎస్సారెస్పీ కెనాల్ వెంట మొక్కలను నాటించేలా చూడాలని తెలిపారు. కెనాల్ వెంట ఉన్న సర్కార్ తుమ్మలను తొలగించాలన్నారు. హరితహారం కార్యక్రమంలో జిల్లాలో 47 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్దేశించామని తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో విరివిగా మొక్కలను నాటేలా చూడాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటించి మోడల్ బృహత్ పల్లె ప్రకృతి వనాలుగా తీర్చిదిద్దాలన్నారు. క్రీడలకు ప్రాంగణాల కోసం ఎకరం స్థలాన్ని గుర్తించాలని సూచించారు.



## గాయత్రి బ్యాంకు సేవలు అభినందనీయం

### - ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్

**కరీంనగర్ మే 27 (ప్రజామంటలు):** గాయత్రి బ్యాంకు, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కరీంనగర్ శాఖా ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మరణించిన ఖాతాదారు ఓస్మ నిర్మల కుటుంబానికి ప్రమాద భీమా చెక్కును కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మరియు బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... ఖాతాదారులకు కనీస డిపాజిట్ తో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్యతరగతి వినియోగదారులకు బ్యాంకులు అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు.

## బీరు బాటిల్‌లో చెత్త, చెదారం

**వేలేర్ మే 27 (ప్రజా మంటలు):** వేలేర్ మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పడ్డ శ్రీ రాజేశ్వరి వైన్స్ లో కొనుగోలు చేసిన కింగ్ ఫిషర్ బీర్ బాటిల్ లో చెత్తా, చెదారం రావడం స్థానికంగా చర్చకు దారి తీసింది. బీరు బాటిల్ లో చెత్త చెదారం ఉందని



ఇట్లాంటి మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని షోడశ పల్లి ఉపసర్పంచ్ కీర్తి రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని మద్యం దుకాణాలను తనిఖీ చేసి మద్యం కల్తీ జరగకుండా చూడాలన్నారు.

## రుద్రంగి నుండి మానాల వరకు డబుల్ రోడ్డుకై పరిశీలించిన ఎన్డిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి

**రుద్రంగి మే 27 (ప్రజామంటలు):** మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాలతో రుద్రంగి నుండి మానాల వరకు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడానికి



పరిశీలించిన ఎన్డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి ఉమ్మడి మానాల సర్పంచులు, తెరాస మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి, ప్యాక్స్ చెర్మెన్ చిన్నారెడ్డి,వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య తో కలిసి డబుల్ రోడ్డు పనులను ప్రారంభించడానికి పరిశీలించారు. మొట్ట మొదటిసారిగా వచ్చిన నిజామాబాద్ డిస్టిక్ కోపరేట్ సెంట్రల్ బ్యాంక్ వైస్ ఛైర్మన్ రమేష్ రెడ్డి ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధనవేని రాజారాం, నాయిని రాజేశం, తిక్క భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ప్రధాని నెహ్రూ 58 వ వర్ధంతి

**సికింద్రాబాద్ మే 27 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 58 వ వర్ధంతి ని పురస్కరించుకుని శుక్రవారం బన్సీలాల్ పేట్ డివిజన్ సీసీ నగర్ ప్రాంతములో డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు కీరిటా ఆద్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మర్రి పురురవరెడ్డి నెహ్రూ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నెహ్రూ భారత దేశానికి చేసిన సేవలను ఈసందర్భంగా మర్రి



పురురవరెడ్డి కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన అనంతరం ఆయన పోషించిన పాత్ర కీలకమైనదన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబాల ఈశ్వర్ బాబు, గుంటి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కీరిటా, సి. పి.శంకర్, కుమార్, రాజేందర్, వికాస్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకట్ రాజ్, రాణాప్రతాప్, పార్శి పరమేశ్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేకూరుస్తాం

**జనగామ మే 27 (ప్రజామంటలు):** దేవాదుల ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయే రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ నష్ట పరచమని తగిన న్యాయం చేకూరుస్తానని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలియజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దేవాదుల కాలువ నిర్మాణం లో భూములు కోల్పోతున్న జఫర్గడ్ మండల రైతులుతో కలెక్టర్ సమావేశమయ్యారు. దేవాదుల కాలువ నిర్మాణానికి అవసరమైన భూములను భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఉప్పుగల్లు రిజర్వాయర్ నుంచి పాలకుర్తి రిజర్వాయర్ కు వెళ్లే ప్రధాన కాలువ ఉప కాలువ నిర్మాణానికి అవసరమైన భూమి ఇవ్వడానికి రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు తప్పనిసరిగా న్యాయం చేకూరుస్తానని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధర ప్రకారంగా ధర చెల్లిస్తేనే భూములు ఇస్తామని రైతులు తెలియజేయగా సదరు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, స్టేషన్ఘన్పూర్ మార్కెట్ చైర్మన్ రాజు, ఎంపీటీసీ చిలువేరు శివయ్య, సర్పంచ్ అన్నపు అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా వారి అంత్యక్రియలకు శాగ ధనప్రకాష్ సుజనా ఫౌండేషన్ తరుపున కర్ర సహాయం చేసిన చైర్మన్ శాగ దేవరాజు. ఇది**



## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

### - జిల్లా కలెక్టర్ రవి

**జగిత్యాల మే 27:** ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను



ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని జిల్లా కలెక్టర్ జి.రవి అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీ లోని మార్కండేయ కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద జగిత్యాల జిల్లాలో మొదటి విడతలో 274 పాఠశాలలు ఎంపికయ్యాయని, ప్రస్తుతం 95 పాఠశాలలో ప్రతిపాదనలు పూర్తి చేసి పనుల గ్రౌండింగ్ చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. కోరుట్ల మున్సిపాలిటీ లోనే మార్కండేయ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 24 లక్షలు ఖర్చు చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ అన్నారు. 95 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు రూ.30 లక్షల లోపు ఉండటంతో పాఠశాల నిర్వహణ కమిటీలకు బాధ్యతలు అప్పగిం చామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల నిర్వహణ కమిటీ వద్ద 15% నిధులు ముందుగానే అందుబాటులో ఉంచామని, త్వరిత గతిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ కమిటీ ప్రభుత్వం అందించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులను నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ నిర్ణయించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మార్కండేయ కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలో 24 లక్షలతో నిర్మాణం పనులు చేపడతామని, వీటికి అదనంగా పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్, పెయింటింగ్ రాష్ట్ర స్థాయిలో కొనుగోలు చేసి అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం సైతం సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్నారని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

### మీద మబ్బులు, కింద కుప్పలు

## బిక్కుబిక్కుమంటున్న రైతులు

**కరీంనగర్ మే 27 ( ప్రజామంటలు):** ఆకాశంలో మబ్బులు భూమిపై ధాన్యం కుప్పలతో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బిక్కుబిక్కుమంటూ అరిగోస పడుతున్నా మంత్రి గంగుల కమలాకర్ మీడియాలో ఊకదంపుడు ప్రకటనలకే పరిమితమవుతున్నాడని, పౌర సరఫరాల శాఖ మంత్రి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల



పరిస్థితి దయనీయంగా మారిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ ను కరీంనగర్ నియోజకవర్గంలో నగునూర్, తీగల గుట్టపల్లి గ్రామాల్లో రైతు రచ్చబండ కార్యక్రమం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈసందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు.. దోపిడీ, మితి మీరుతోందని, మరోవైపు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి ప్రజల జీవన వ్యవస్థకే పెను ప్రమాదంగా మారిందన్నారు. ఈ దశలో మోదీ, కేసీఆర్ ల దుర్మార్గపు,పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమైందని వెల్లడించారు. కేసీఆర్ సర్కారు దళిత బంధు ఎన్నికలు అయ్యాక ఇస్తానని చెప్పి వారం రోజులు గడుస్తున్నా అమలు చేయకపోవడంపై సమర శంఖం పూరిస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 57 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్లు ఇవ్వకపోవడం. నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం,నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన వరంగల్ డిక్లరేషన్ గ్రామ స్థాయికి చేర్చేందుకు చేపట్టిన రచ్చబండ కార్యక్రమం మన్నారు. రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టపరమైన అధికారాలతో రైతుకమిషన్, వ్యవసాయాన్ని పండుగ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. కౌలు రైతులకు ప్రతి ఎకరానికి రూ.15 వేలు, ఉపాధి హామీలో నమోదు చేసుకున్న భూమిలేని రైతుకూలీలకు ఏడాదికి రూ. 12 వేలు అందిస్తామని అన్నారు. రైతులపంటకు గిట్టుబాటుధర, ప్రతి గింజను కొంటామని చెప్పారు. భూమిలేని రైతులకు బీమా, ఉపాధిహామీకి వ్యవసాయాన్ని అనుబంధం చేస్తామని చెప్పారు. ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని.కరీంనగర్ కార్పొరేషన్ లో శివారు విలీన గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతన్నకు అండగా, కాంగ్రెస్ ఉండగా దేశానికి వెన్నెముక అయిన రైతన్నల అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యం. వ్యవసాయం దండగ అన్న పరిస్థితుల్లో రైతుల కోసం ప్రాజెక్టులు నిర్మించి, ఏక కాలంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్ తో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరుతో రైతన్నలు రెక్కలు ముక్కలు చేసుకొని సాగు చేసుకున్న పంటలకు కనీసం మద్దతు ధర అందని పరిస్థితి ఉంది.ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగానికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ 9 హామీలతో వరంగల్ డిక్లరేషన్ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, చెర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, విక్టర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,దండి రవీందర్,దన్న సింగ్, దేవేంద్ర, జీడి రమేష్, జీలకర్ర రమేష్, సలీమొద్దిన్, మొసళ్ళ రాంరెడ్డి, కీర్తి కుమార్, శహింషా, శబనా మహమ్మద్, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

### రాజ్యంగాన్ని నిర్వీర్యం చేసేందుకే

## కేంద్రం ప్రైవేటీకరణ బాట

### జూన్ 11 న రాజ్యాంగ రక్షణ మహార్యాలీ

**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):** ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాల హక్కులను కాలరాసే విధంగా రాజ్యాం గాన్ని నిర్వీర్యం చేస్తు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రవేటికరిస్తుందని తెలంగాణ ప్రజాసంఘాల



జేఏసీ కార్య నిర్వహక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన టిపిఎస్ జేఏసీ, టిఏవైఎస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహానాయకుడిని ఎపి ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటులో బాగంగా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేస్తే అక్కడ కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతు విధ్వంసం సృష్టించడం రాజ్యాంగ ప్రధాతను అవమానించడమే అని ప్రజాస్వామిక వాదులు పూర్తిగా ఖండించాలన్నారు. మోడీ ప్రభుత్వం మనుస్మృతిని మళ్లీ ఈ దేశంలో కొనసాగించాలనే ఎత్తుగడలో కుట్రలు చేస్తుందని, కార్మిక,కర్షకుల నడ్డివిరిచేందుకు నల్లచట్టాలు తెస్తు నయవంచనకు తెరలేపారన్నారు. అలాంటి మనువాద ఆలోచనలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను యుద్దానికి సిద్ధం చేసేందుకే జూన్ 11 న కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ రక్షణ మహార్యాలీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం అమ్మ రమాబాయి అంబేద్కర్ 87వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ర్యాలీ కి సంబంధించిన కరపత్రాలను జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం సారథ్యంలో జరిగే ఈ మహార్యాలీలో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, రైతులు, విద్యార్థులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేట భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిఏవైఎస్, టిపిఎస్ జేఏసీ జిల్లా నాయకులు చిర్ర గంగాధర్, కొంగర పవన్, బోనగిరి మల్లారెడ్డి, కొండ వెంకటేష్ గౌడ్, ఎర్ర రమేష్, చెలమద్ది వినోద్, మారంపెల్లి బాబు, మల్లయ్య, మారంపెల్లి అంజయ్య, బంగారు దీపక్, చిర్ర లచ్చయ్య, సంకటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి పట్టివేత : బెల్లం పానకం నిల్వల ధ్వంసం

**మల్లాపూర్ మే 27 (ప్రజామంటలు):** మెట్ పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ మండలంలో గల వివిధ గ్రామాలపై ఎక్సైజ్ స్టేషన్ మెట్ పల్లి డిటీఎఫ్ టీం జగిత్యాల,



ఏన్ ఫోర్స్ మెంట్ కరీంనగర్ ఆధ్వర్యంలో సంయుక్త దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో వాల్గొండ తండాకు చెందిన లకావత్ పద్మ అనే మహిళ వద్ద జీరో పాయింట్ 5 లీటర్ల నాటుసారా ని గుర్తించి కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే ఓబులాపూర్ గ్రామ శివారులో బెల్లం పానకం నిల్వలను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ ఎం రాధ తెలిపినారు. అధికారులు మాట్లాడుతూ నాటు సారాయి తయారు చేసిన అమ్మినా, సరఫరా చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ ఎస్ ఐ కే సాయిబాబా, ఎం.ఎ మజీద్, డిటి ఎఫ్సిఐ ఎస్. అశోక్ కుమార్, కానిస్టేబుల్స్ అఫ్రోజ్, సారిక, డిటిఎఫ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఖిలాషాపురంలో సంక్షేమ పథకాలపై

## కళా ప్రదర్శనలు

**జనగామ మే 27 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథ కాలపై రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు జనగామ జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళాప్రదర్శనలు ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, రైతుబంధు రైతు బీమా, మిషన్ భగీరథ, కెసిఆర్ కిట్ వంటి పథకాలపై పాటలు, కళా ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. కళాకారులు జనగామ శంకర్, గట్ట గళ్ళ సంజీవ, కారుపోతుల సోమన్న, భానోత్ గణేష్, బావండ్లపల్లి చిరంజీవి, కెమిడి కనకరాజు, పన్నీర్ కనకరాజు, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

## మన ఊరు - మన బడి ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్ పర్సన్

**రాయికల్ మే 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్, మూట పెల్లి, ఆలూరు గ్రామాలలో మన ఊరు మన బడి కార్యక్రమన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్. అనంతరం ఒడ్డె లింగాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమా లకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్ర శేకర్



గౌడ్, జడ్పిటిసి అశ్విని, ఎంపీపీ సంధ్యారాణి, పిఎసిఎస్ చైర్మన్ లు మల్లా రెడ్డి, రాజా లింగం, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, మండల కో ఆప్షన్ ముకిద్ సర్పంచ్లఫోరమ్అధ్యక్షుడు శ్రీనివాస్ సర్పంచులు గంగారెడ్డి, తిరుపతి, భాగ్య లక్ష్మి, భాస్కర్ రావు, వెంకమ్మ, ఎంపిటిసిలు విజయలక్ష్మి, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్ మేడ్చల్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహిస్తున్న రెడ్డి సంగ్రామ మహాసభకు గొల్లపల్లి నుంచి తరలివెళ్లిన రెడ్డి నాయకులు అధ్యక్షులు పిసు తిరుపతి రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ నిశాంత్ రెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, కార్యదర్శి స్వామిరెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు

## బతుకమ్మ కుంటలో యూట్యూబ్ పాట షూటింగ్

**జనగామ మే 27 (ప్రజామంటలు):** జనగామ బతుకమ్మ కుంటలో నేహా ప్రొడక్షన్ యూట్యూబ్ చానెల్ ప్రసారం చేసే పాటను జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పోకల జమున లింగయ్య క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పోకల జమున లింగయ్య మాట్లాడుతూ జనగామ



ప్రాంతంలో షూటింగ్‌లు చేయడానికి అనువైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. బలమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన మణి మాట్లాడుతూ.... బతుకమ్మ కుంట, గండి రామారం, కొలను పాక పరిసర ప్రాంతాలు షూటింగ్ కోసం ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు కౌన్సిలర్ వాంకుడోతు అనిత, నటి నటులు కాశీరామ్ నాయక్, సాక్షి శర్మ, డైరెక్టర్ సురేష్, రైటర్ వసంత్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పండుగ నరేష్, కొయ్యడ రవి, గుడికందుల సాంబమూర్తి, పండుగ సాయి, వెంపటి అజయ్, ధారవత్ వినోద్ కుమార్, సాయిరెడ్డి నరేందర్, శాగ అంజనేయులు బొట్ల సాయి గణేష్, పాల్గొన్నారు.

## పాఠశాల పనులు వేగవంతం చేయాలి

**జనగామ మే 27 (ప్రజామంటలు):** మనఊరు-మనబడి ప్రణాళిక కార్యక్రమం క్రింద చేపడుతున్న పాఠశాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపడుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు నర్మెట్ట మండలం బొమ్మకూరు పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన వాటర్ ట్యాంక్, విద్యుద్దీకరణ, ప్రహరీ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, తహసీల్దార్ గంగభవాని ఉన్నారు.





## స్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**మెట్‌పల్లి మే 27 (ప్రజామంటలు):** మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్డులో గల స్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పనుల్లో నాణ్యతగా ఉండాలని అని అలాగే మెట్ పల్లి పట్టణ ఉన్నత మున్సిపల్ అధికారులకు ఉన్నత అధికారులకు చైర్మన్ కి ఎప్పటికప్పుడు ఏ విధంగా పనులు జరుగుతున్నాయి, ఏ విధంగా చేయాలో తెలియజేయాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. కొన్ని పనులు జరిగిన వాటిని పరీక్షించి ఏ విధంగా నిర్మాణం ఉండాలని అధికారులతో మాట్లాడి ఇంచార్జి ఆఫీసర్ కు, డిఈ కి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర్ రావు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కౌన్సిలర్స్ లంక గంగాధర్, బంగారు కల కిషోర్, అంగడి పురుషోత్తం, పోచయ్య. యమ రాజయ్య. మొరపు గంగాధర్, కో ఆప్షన్ మార్గం గంగాధర్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, చర్లపల్లి ఆనంద్ గౌడ్, డిఈ, ఏఈ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి బండి సంజయ్‌పై సి.ఐ.కి వినతిపత్రం

**మెట్‌పల్లి, మే 27 (ప్రజామంటలు):** ముస్లిం మరుజిఇంతేమా కమిటీ వారి ఆధ్వర్యంలో మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ కి వినతిపత్రం ఇచ్చారు. బిజెపి



రాష్ట్ర అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ముస్లిం లపై చేసిన వ్యాఖ్యలకు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని వెంటనే దానిని కేసు బుక్ చేసి అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్ కె అఖిల్, అబ్దుల్ అలీమ్ కురేషి ఇన్తేజ్. హుస్సేన్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ హోమ్స్‌కి రైతు బంధు రావడం సిగ్గుచేటు

### - ప్రభుత్వ సొమ్ము వృధా

**తిమ్మాపూర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో శంకర్ హోమ్స్ నిర్మించడం జరిగింది. సర్వేనెంబర్ 299 లో 6ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా నాలుగు ఎకరాలలో శ్రీ శంకర్ హోమ్స్ పేరుతో ప్లాంట్స్ పెట్టి ఇండ్లు కట్టి వినియోగదారులకు దాదాపు ఒక్కొక్క ఇంటిని 30 నుంచి 40 లక్షలకు రియల్టర్ అమ్ముకొని వెళ్లిపోయాడు. మిగిలిన వ్యవసాయ భూమి 2 ఎకరాలు



ఉండగా రైతుబంధు రెండు ఎకరాలకు కాకుండా ఇండ్లు నిర్మించిన నాలుగు ఎకరాలతో కలిపి మొత్తం ఆరు ఎకరాలకు యధావిధిగా ఇప్పటికి నాలుగు పర్యాయాలుగా రైతుబంధు పడుతుంది. శుక్రవారం ఒక ప్రకటనలో సీపీఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ బోయిని తిరుపతి మాట్లాడుతూ.... ఇదంతా ఎక్కడో కాదు, తిమ్మాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి శంకర్ హోమ్స్. ఇలా ప్రభుత్వ ఖజానా వృధాగా పోతున్న తిమ్మాపూర్ మండల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నిమ్మకు నీరెత్తినట్లు ఉండి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని మండిపడ్డారు. 299 సర్వే నంబర్ లో హోమ్స్ నిర్మించే టప్పుడు రెవెన్యూ అధికారులు నాల కన్వర్షన్ లాంటి సరయిన పర్మిషన్లు చూసుకొని ఉంటే ఇంత ప్రభుత్వ సొమ్ము వృధాగా పోయేదా అని అధికారులను నిలదీసారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ఇన్ని సంవత్సరాలు ఇచ్చినటువంటి రైతుబంధు తిరిగి ప్రభుత్వ ఖజానాకు జమ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బోయిని తిరుపతి కోరారు.

## మే 29న ఉచిత వైద్య శిబిరం

మల్యాల మే 27 (ప్రజామంటలు): అర్విఎం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మల్యాలలో ఈ నెల 29న ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బిజెపి మండలశాఖ అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన మరియు కిడ్నీకి సంబంధించిన గర్భకోశవ్యాధులు, చిన్న పిల్లలు సరిగ్గా తినకపోవడం, పిల్లలు ఎదుగుదల లేకపోవడం, థైరాయిడ్, బిపి. షుగర్ అర్శమొలలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, చెవిలో చీము కారడం, ధ్వని లోపించడం, కానీ పుట్టుకతో అవయవ లోపం ఉన్నా, కానీ మరి ఇతర రోగాలు సంబంధించిన ముప్పై మంది డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నట్లు తెలిపారు. డాక్టర్లు సలహాల మేరకు ఉచిత మందులు ఇవ్వబడును అని అన్నారు.

## గ్రామదేవతలను దర్శించుకున్న రాష్ట్ర ఇఫ్కొ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి

**తిమ్మాపూర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామ దేవతల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజున గ్రామ దేవతలైన భూలక్ష్మీ, మహాలక్ష్మీ సహిత నాభిశీల బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం శు



క్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భూలక్ష్మీ, మహాలక్ష్మీ, నాభిశీల ప్రతిష్ట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ చింతల రజిత లక్ష్మారెడ్డి, పోరండ్ల సొసైటీ వైస్ చైర్మన్ ఎల్లాల రమణారెడ్డి, ఉప సర్పంచ్ కిన్నెర సతీష్, ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలు కట్టలేక యువకుడు ఆత్మహత్య

**మానకొండూర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన మార్క ప్రశాంత్ (26) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అన్నారం గ్రామంలో చోటు చేసుకుంది. మృతికి గల కారణాలు అదే అన్నారం గ్రామనికి చెందిన ముద్రకోలా



రామాంజనేయులు తండ్రి రాజేశం అను అతను అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి 10% నుండి 15% వడ్డీ వసూలు చేయడంతో మొత్తం 20 లక్షల వరకూ అప్పు చూపించాడని అప్పులు కూడా ఎవ్వరికి తెలియకుండా నాకు ఇవ్వాలని అను బెదిరింపులకు గురి చేశాడని సూసైడ్ నోట్లో మార్క ప్రశాంత్ పేర్కొన్నాడు. అదేవిధంగా ఇప్పటికే పది లక్షల రూపాయలు చెల్లించినట్లు సూసైడ్ నోట్లో మృతుడు పేర్కొన్నాడు. ప్రశాంత్ కు భార్య అనన్య ఐదు నెలల గర్భవతి.

**భార్యకు కూడా లెటర్...**

సారీ అనన్య, అప్పు చేసి తప్పు చేశానంటే, పెళ్లి చేసుకొని ఇంకా పెద్ద తప్పు చేశాను. అనన్య సారీరా అంటూ ప్రశాంత్ రాసిన లేక చదువుతూ అందరూ కన్నీటి పర్యంతం అయ్యారు.

అయిదు నెలల గర్భంతో ఉన్న భార్యను, తల్లిదండ్రులను వదిలి కానరాని లోకాలకు వెళ్తున్నానంటూ ప్రశాంత్ రాసిన లేఖ కలిచివేసింది. తమ్ముడు అమ్మనాన్నను మంచిగా చూసుకో రామాంజనేయులుకి మాత్రం ఒక్క రూపాయ కూడా కట్టకు అని లేఖలో కోరాడు. ప్రశాంత్ తండ్రి మార్క ఆంజనేయులు తన కొడుకు మృతికి కారణమైన ముద్ర కోల రామాంజనేయులుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొనగా మానకొండూర్ పోలీసులు ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

### మానవ అక్రమ రవాణా, మహిళలను, చిన్న పిల్లలను

# వేదిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్



**జగిత్యాల మే 27 (ప్రజామంటలు):** మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించ దానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళలపై అత్యాచారం, అసభ్యంగా దాడి చేయడం, అనుచితంగా తాకడం మొదలైన లైంగిక నేరాల కేసులలో, మానవ అక్రమ రవాణా ను నిరోధించడంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేకత కలిగి ఉంది అన్నారు. మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరం తరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షా ర్హులు అవుతారని, 18 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారు.

(మానవ అక్రమ నిరోధక శాఖ) ని ఎప్పుడు సంప్రదించాలి:

మానవ అక్రమ రవాణా, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ, బాల కార్మికులు, బలవంతంగా లేదా బంధిత కార్మికులు, చట్టవిరుద్ధమైన అవయవ తొలగింపు, వ్యవస్థీకృత భిక్షాటన లేదా దత్తత కోసం పిల్లలను విక్రయించడం, గృహ హింస, సైబర్/ఫోన్ వేదింపులు, బహిరంగ బహిరంగ ప్రదేశాల్లో వేదింపులు, పిల్లల పై అసభ్యకర ప్రవర్తన, ఈవ్టీజింగ్, వివాహ సంబంధిత మోసాలు, ఎన్ఆర్ఐ గృహ హింస వేధింపులు, మానవ అక్రమ రవాణా తప్పిపోయిన వ్యక్తులను కనుగొనుట గురించి వంటి సమస్యలను ఎదుర్కొంటే జిల్లా ఏహెచ్టీయూ జోక్యం చేసుకుంటుందన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు డైల్ 100 గాని, లేదా ఏ హెచ్ టీ యూ ఇన్స్పెక్టర్ కిరణ్ 9440795588 గాని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

### కేంద్రంతో తాడో పేడో తేల్చుకుంటాం.

# మాదిగల మద్దతు లేనిది ఎలా గెలుస్తారు?

**సికింద్రాబాద్ మే 27 (ప్రజామంటలు):** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వహిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేటి నుంచి రాష్ట్రంలో మాదిగల సంగ్రామ యాత్రను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



ప్రకటించారు. శనివారం సాయంత్రం 4:00 గంటలకు మేడ్చల్ నుంచి ప్రారంభమయ్యే మాదిగల సంగ్రామ పాదయాత్ర మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగు నెలల పాటు 119 నియోజకవర్గాలను కలుపుతూ కొనసాగుతుందన్నారు. శుక్రవారం పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ ఆవిర్భావించి జులై 7 నాటికి 28 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో గ్రామ, గ్రామాన జెండా పండుగ జరుపుకోవాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఆగస్ట్ మొదటి వారంలో ఛలో ఢిల్లీ, సెప్టెంబర్ లో ఛలో హైదరాబాద్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జూన్ 1 నుంచి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం నుంచి సంగ్రామ యాత్ర 175 నియోజక వర్గాలను కలుపుతూ పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం ప్రతి గ్రామంలో మాదిగలను చైతన్య పరిచి, రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత సాధనకు కార్యోన్ముఖులను చేయడమే నని అన్నారు. ఎస్సీ వర్గకరణ విషయంలో మాట నిలబెట్టుకోలేని కేంద్రంలోని బీజేపీ ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఎలా అధికారంలోకి వస్తామని భావిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రెండు రాష్ట్రాల్లో అన్ని కులాలతో పోల్చితే ఎక్కువ శాతం కలిగిన మాదిగల ఓట్లు పొందని బీజేపీ అధికారం లోకి వస్తామనుకోవడం పగటి కల మాత్రమే నని దుయ్యబట్టారు. ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్షా, ప్రధాని మోడీ గాని వర్గీకరణ ఊసును తీయకపోవడం వారి విధానం ఏమిటో అర్థం అయిందన్నారు. పార్లమెంట్ ఉభయసభల్లో వర్గీకరణ బిల్లు పెడితే వెంటనే అన్ని పార్టీల మద్దతుతో పాస్ అవుతుందని, అయినప్పటికీ బీజేపీ నాయకులు తమకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. 1996 నుంచి 2018 వరకు ప్రతి ఎన్నికల్లో తమ మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని పెడుతున్న బీజేపీ నాయకులు ఎన్నికల తర్వాత ఆ అంశాన్ని మరిచిపోతున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ నిర్వహించే సభలకు వచ్చి మద్దతు పలుకుతున్న బీజేపీ నాయకులు పార్లమెంట్ లో మాత్రం బిల్లు పెట్టకపోవడం అన్యాయమన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వానికి అప్పటి బీజేపీ నాయకులు వర్గీకరణకి మద్దతుగా లేఖలు రాశారని, మాదిగ లను 27 సంవత్సరాల నుండి నమ్మిస్తూ మోసం చేస్తూ పగటి కలలు కంటున్నారు అని దుయ్యబట్టారు. కోనసీమ అలర్లు అగ్రవర్ణాల పనే. కోనసీమ జిల్లాకు డా. బీ.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడంపై రాద్ధాంతం జరగడం విచారకరమని మందకృష్ణమాదిగ అన్నారు. అక్కడి అన్ని పార్టీల్లో ఉన్న కాపు కులస్థులకు అంబేద్కర్ పేరు పెట్టడం ఇష్టం లేదన్నారు. అన్ని పార్టీలు నోటితో గౌరవిస్తూ, నుదుటితో వెక్కిరిస్తున్నాయని అన్నారు. జనసేన పవన్ కళ్యాణ్ కోనసీమ అంబేద్కర్ జిల్లా పేరు పై స్పష్టమైన తన అభిప్రాయం చెప్పకుండ డొంక తిరుగుడు సమాధానాలు చెబుతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తామని, రాజ్యాధికారాన్ని దృష్టిలో పెట్టుకొని, పొత్తులపై అప్పుడు ఆలోచన చేస్తామని, అన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### ప్రత్యేకంగా సమావేశమైన ఆలయ కమిటీ

### టెంపుల్ రెనోవేషన్‌కు ఎండోమెంట్ నుంచి అనుమతి

**సికింద్రాబాద్ మే 27 (ప్రజామంటలు):** శ్రీనివాసనగర్ లోని శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి కమిటీ



ప్రతినిధులు ఆమోదం తెలిపారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఈ.ఓ. రాజేష్ కుమార్ ల నేతృత్వంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఆలయాన్ని అన్ని విధాల డెవలప్ మెంట్ చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు గాను ఈసందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. పాత ఆలయాన్ని కూల్చివేసి, తిరిగి ఆలయ రెనోవేషన్ లో భాగంగా జూన్ 5 నుంచి 10వ తేది వరకు ఆరు రోజుల పాటు బాలాలయ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధాన ఆలయం మొత్తం రెనోవేషన్ పూర్తి చేసుకొని పున: ప్రారంభమయ్యేంత వరకు బాలాలయంలోనే స్వామి వారి పూజలు, భక్తుల దర్శనం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలోని మూలమూర్తుల శక్తిని ఆవాహనం చేసుకుని కలశాల్లో నింపి, ప్రతిష్ఠించి దీపదూప నైవేధ్యాలతో ఆర్జిత సేవలను యదావిధిగా నిర్వహిస్తామని, భక్తులు బాలాలయాన్ని సందర్శించి ఎప్పటిలాగే పూజలు చేసుకోవచ్చని వారు వివరించారు. ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయశాఖ నుంచి అన్ని రకాల అనుమతులు ఇప్పటికే పొందామని, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్, స్థానిక కార్పొరేటర్ సామల హేమలు తమవంతు సహాయసహకారాలు అందిస్తామని హామి ఇచ్చారని తెలిపారు. శ్రావణ మాసంలో కూల్చివేత పనులు ప్రారంభించి, రెండేళ్లలో నూతన ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు శ్రీకృష్ణ యజుర్వేద సంపూర్ణ పారాయణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు ఆర్థికంగా తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఈఓ రాజేష్ కుమార్, ఛైర్మన్ బసవరాజు శ్రీనివాస్, దేవాదాయశాఖ స్తపతి వలినాయగమ్, శిల్పి వెంకటేష్, పునర్నిర్మాణ కమిటీ ప్రతినిధులు పీఏఆర్ఎస్ సుబ్రహ్మణ్యం, బాలభాస్కర్ కుమార్, వేణుగోపాలరావు, లక్ష్మీనారాయణ, శివశంకరన్, నారాయణన్, సుజయ్ ప్రకాష్, ఉమేష్, గాయత్రి లు పాల్గొన్నారు.



# రైస్ మిల్లు తనిఖీ, సీజ్

**గొల్లపల్లి మే 27 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలోని చిల్వాకోడూరు గ్రామంలో ఉన్న శ్రీ సాయి దుర్గ రైస్ మిల్ ను డిటిసిసిఎస్.ఎం. రాజేష్ కుమార్ సీజ్ చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి ఆదేశాల మేరకు డిటిసిసిఎస్.ఎం. రాజేష్ కుమార్ రైస్ మిల్లు ను తనిఖీ చేయగా మిల్లులో బియ్యం నిల్వలు అధిక మొత్తంలో ఉండగా అవి పీడీఎస్ బియ్యమా? లేదా రైతులు తెచ్చిన వడ్లను బియ్యంగా వేరు చేశారా అనే అనుమానంతో ఉన్న బియ్యం నిల్వల నుండి కొన్ని నమూనాలను స్వీకరించి, పై అధికారుల ఉత్తర్వుల వచ్చేవరకు ఇట్టి మిల్లును సీజ్ చేస్తున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాజేష్ కుమార్, సివిల్ సప్లై ఇన్ స్పెక్టర్ మహేశ్వరరావు, సిబ్బంది రాకేష్, ఆర్.ఐ. రాజేందర్ రావు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి గ్రామంలో భారీ అగ్నిప్రమాదం

**హుజురాబాద్ మే 27 (ప్రజామంటలు):** హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్న సమయంలో గుండా మల్లారెడ్డి, గుండా రామ్ రెడ్డి, గుండా తిరుపతి రెడ్డి లకు సంబంధించిన గడ్డికట్టలు, గడ్డివాములు, పశుగ్రాసము కరెంటు వైర్లు, మోటారు పైపులు మరియు 30 ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని



ప్రమాదంలో కాలి పోవడం జరిగింది. గ్రామస్తులు తెలిపిన సమాచారంతో మంటలను ఫైర్ ఇంజన్ వాళ్ళు వచ్చి అదుపు చేయడం జరిగింది. ఈ సంఘటన వల్ల మంటల్లో పశుగ్రాసం దగ్ధం కావడం తోపాటు ఆస్తి నష్టం సంభవించడం వలన సంబంధిత రైతులు దుఃఖం లో మునిగిపోయి అధికారులు స్పందించి సహాయం చేయవలసిందిగా కోరడం జరిగింది.

### అన్ని వర్గాలకు అందుబాటులో

## అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల

**జనగామ మే 27 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రెసిడెన్షియల్ స్కూల్ కు అన్ని వర్గాల విద్యార్థులకు అందుబాటులో



ఉండే విధంగా ఏర్పాటు చేశారని జనగామ డి.ఇ.ఓ. కె. రాము అన్నారు. శుక్రవారం పాఠశాల ప్రత్యేక ఆదికారి ఎండబట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఆంగ్ల మాధ్యమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్‌లో 5 నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాద్యంలో విద్యా బోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వనరుల విద్యార్థులు ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. భగవాన్ దాస్, పి.సంయుక్త రాణి, నరసింహరావు, బి.శ్రీనివాస్, రేణుకుంట్ల మురళి, రామరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ కుంట

## అభివృద్ధి మరిచిన టి.ఆర్.ఎస్.

**జనగామ మే 27 (ప్రజామంటలు):** బతుకమ్మ కుంటను కాపాడుకోవాలని జనగామ జిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు అన్నారు. జనగామ



జెఎసి నాయకులు మాట్లాడుతూ.... బతుకమ్మ కుంటలో ఎటువంటి సమాచారం లేకుండా రాత్రి తవ్విన స్థలంలో పిల్లల పార్క్ ఏర్పాటు చేయాలని, బతుకమ్మ కుంట చుట్టూ ఎఫ్.టి.ఎల్.లో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చి వేయాలని, మీటింగ్‌లు, ఈవెంట్‌లు పెట్టకుండా చర్యలు తీసు కోవాలని రాజు డిమాండ్ చేశారు. టిజివిపి గన్ను కార్తీక్ మాట్లాడుతూ.... పచ్చదనం పక్కన పెట్టిన నాయకులు పైసలు వచ్చే పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిజివిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, సుభాష్, ముకేశ్, అరవింద్ పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలను అందజేయాలి

**సైదాపూర్ మే 27 (ప్రజామంటలు):** రతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామ సర్పంచ్ గుండేటి సునీత రాణి జయకృష్ణ తెలిపారు. ఎల్లంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చాణక్య ఫర్టిలైజర్స్ ఫెస్టిస్ సీడ్స్ షాపును సర్పంచ్ గుండేటి



సునీత రాణి జయకృష్ణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫర్టిలైజర్ షాపును ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయం అన్నారు. రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు సంధి రాజిరెడ్డి, కొలే సుశీలరావు, గుండేటి సాంబయ్య, కోలే శ్రీనివాస్, గాజుల మొగిలి, మెడవేణి చంద్రయ్య పాల్గొన్నారు.



# మహేశ్వర్ రెడ్డి నిరసన దీక్ష

### మున్సిపల్ ఉద్యోగ నియామక ప్రక్రియను నిలిపివేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్

**నిర్మల్ మే 27 (ప్రజామంటలు):** మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల ఉద్యోగాల నియామకాల్లో జరిగిన అవకతవకలపై గత కొంత కాలంగా ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. దీంతో ఆందోళన చెందిన జిల్లా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆఘమేఘాల మీద ఉద్యోగ నియామక ప్రక్రియ నిలిపివేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఉద్యోగ నియామక ప్రక్రియ పూర్తిగా రద్దు చేసి, అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఆర్యన్ ఆర్ట్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

**హైదరాబాద్ మే 27 (ప్రజామంటలు):** ఆర్యన్ ఆర్ట్స్ అకాడమీ తమ తొమ్మిదవ సంవత్సరపు సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలను నిర్వహించింది. మే 01 వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకూ ఈ క్యాంప్‌ను నిర్వహించడంతో పాటుగా పలు కార్యక్రమాలలో ప్రాధమికాంశాల పట్ల శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోషా మహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ పాఠశాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరీష్ అందించిన ప్రసంగాలు మనసుకు హత్తుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీ-9 టీవీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అర్వింద్ కుమార్, తెలంగాణా సాంఘిక సంక్షేమ శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సోమవరపు మహేశ్వర్, జలరామ్ బాపా మందిర్ ఛైర్మన్ మాణిక్, సంప్రదాయ జానపద నృత్య కళాకారుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.




## పోలీసుల ఆధ్వర్యంలో నేడు ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ శిక్షణ

**హుస్నాబాద్ మే 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్, కోహెడ మరియు అక్కన్నపేట మండలాలకు చెందిన కానిస్టేబుల్ మరియు ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న అభ్యర్తులకు సిద్దిపేట పోలీస్ కమీషనర్ ఎన్. శ్వేత ఆధ్వర్యములో ఉదయం 06.00 గంటల నుండి ఉచిత ఫిజికల్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు హుస్నాబాద్ లోని మినీ స్టేడియం నందు ఫిజికల్ డైరెక్టర్స్ సత్యనారాయణ రెడ్డి, వెంకటస్వామి మరియు రాజుల పర్యవేక్షణలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణలో పురుష అభ్యర్థులకు 1.6 కి.మీ. రన్నింగ్, మహిళా అభ్యర్తులకు 800 మీ. రన్నింగ్, షాట్ పుట్ మరియు లాంగ్ జంప్ విబాగాలాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున హుస్నాబాద్, కోహెడ మరియు అక్కన్నపేట మండలాలకు చెందిన కానిస్టేబుల్ మరియు ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న మహిళ, పురుష అభ్యర్తులు పిటి డ్రెస్సులో ఉదయం 06.00 గంటలకు హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని హుస్నాబాద్ ఏస్పిపి వాసాల సతీష్ తెలిపారు.



## బెల్లం వర్తక, వ్యాపారులతో సమావేశం

**మెట్ పల్లి మే 27 (ప్రజామంటలు):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి మెట్ పల్లి స్టేషన్ పరిధిలో గల హెూల్సేల్ బెల్లం వర్తక వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కొన్ని సూచనలు చేయడం జరిగింది. బెల్లం ను 10 కేజీల కంటే ఎక్కువ అమ్మిన వారి సమాచారం ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వ్యాపారి వద్ద ఉండవలెను. ఇట్టి సమాచారంను ఎక్సైజ్ సిబ్బంది కి క్రమం తప్పకుండా తెలియజేయవలెను. అనుమానితులను గుడుంబా తయారీ చరిత్ర కలిగిన



వ్యక్తులకు గ్రామాలకు బెల్లం అమ్మకూడదు అట్టి సమాచారం ఎక్సైజ్ సిబ్బంది కి తెలియజేయలి. ఎక్సైజ్ వారు చెప్పిన నియామలు పాటించకుండా బెల్లం అమ్మిన పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ వహీద్, కానిస్టేబుల్ రవి, రమ్య, విజయలక్ష్మి, రామచందర్ లు, కోరుట్ల మెట్పల్లి బెల్లం వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానాన్ని మంజూరు చేసిన ఎమ్మెల్యే

### - కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రావుల రమేష్

**తిమ్మాపూర్ మే 27 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో యువతకు, క్రీడా మైదానం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎంపిడివో, ఈవోపీఆర్ డి, మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్, ఉపసర్పంచ్ బేతీ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ రాజశేఖరరెడ్డి, హరీ అంజయ్య, రామయ్య, ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.... యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహద పడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించి వారికి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పుకొచ్చారు. అనంతరం క్రీడా మైదానాన్ని మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే రసమయికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఐకెపి కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రైతు సంఘం నాయకులు

**జనగామ మే 27 (ప్రజామంటలు):** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలం కుర్చపల్లి, పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని ఐకెపి కేంద్రాలను శుక్రవారం సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు భూక్య చందు నాయక్ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా ఐకేపీ కేంద్రాలు ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి విడాలని అన్నారు. రైస్ మిల్లర్లు తమ ఇష్టారాజ్యంగా రైతుల నుండి తరుగు పేరుతో అక్రమంగా చేస్తున్న దోపిడీని అధికారులు వెంటనే అప్రమత్తమై అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి మూడు వందల సీరియళ్లు ఉండగా కేవలం 50 నుండి100 కూడా దాటిన పరిస్థితి లేదన్నారు. రైతే భరించాలని రైతుపై భారం వేస్తున్నారని ఒకవైపు వర్షంతో ధాన్యం తడిసి అనేక ఇబ్బందులు పడ్డ రైతులకు మరొకవైపు మిల్లర్ల యజమానులు దోచుకుంటున్నారని దీనిపైన ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం మండల అధ్యక్షుడు మంచాల మల్లేష్, పుల్లయ్య అయోధ్య కొమురయ్య నరేష్ పీ నరేష్ యాకయ్య వరాల రాజు, పులిగిల్ల రాజు, భక్తుల శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు బెల్లి సంపత్ మల్లయ్య మాచర్ల సమ్మయ్య సిహెచ్ వెంకటయ్య, ఉప్పునూతల సురేష్ పద్మ, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హెల్త్ సెంటర్‌కు కేంద్రం నుంచి రూ. 20 లక్షలు

### ఆసుపత్రుల బలోపేతానికి కేంద్రం చర్యలు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### బోయిగూడ యూపీహెచ్సీని సందర్శించిన మంత్రి

**సికింద్రాబాద్ మే 27 (ప్రజామంటలు):** పేద, మద్య తరగతి



ప్రజలు తమ అనారోగ్య సమస్యలతో ముందుగా సందర్శించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరింత బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వ పలు చర్యలు తీసుకుంటుందని, ఇందుకు భారీగా నిధులను కేటాయించబోతున్నామని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్ బోయిగూడ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా తాము ఇచ్చిన రూ 10 లక్షల నిధులతో నిర్మించిన ఆసుపత్రి ఆవరణలోని పేషంట్లకు నీడనిచ్చే షెడ్డును, తదితర పనులను పరిశీలించారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి మౌళిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం తరపున త్వరలో రూ. 20 లక్షలు చొప్పున ఇవ్వనున్నామన్నారు. కరోనా పాండమిక్ లో కోవిడ్ టెస్టులు, వ్యాక్సిన్ లను ప్రజలకు అందించడంలో నిరంతరం నిబద్ధతతో పనిచేసిన వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్లో రోగులకు అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువ వైద్యురాలు డా. సుమధుర హాసిని, డిప్యూటీ డీఎమ్హెచ్వో డా. సక్కుబాయి లను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాలశంకర్, బీజేపీ నాయకులు టి. రాజశేఖర్ రెడ్డి, ఉమేశ్ ఖండేల్వాల్, ఆనంద్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బి.ఆర్. అంబేద్కర్ పేరును వ్యతిరేకించడం సిగ్గు చేటు

### ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ

**తరిగొప్పుల మే 27 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, ప్రపంచ వ్యాప్తంగా మేధావిగా పేరు గాంచిన డా.



బి.ఆర్. అంబేద్కర్ పేరును కోనసీమ జిల్లాకు పెట్టడాన్ని వ్యతిరేకించడం సిగ్గుచేటని ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు. జనగామ జిల్లా తరిగొప్పుల మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షతన జరుగగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అక్కడ నూతనంగా ఏర్పడిన వివిధ జిల్లాలకు ఎన్టీఆర్, వైఎస్సార్, అల్లూరి, అన్నమయ్య, పొట్టి శ్రీరాములు, ప్రకాశం పేర్లు పెడితే లేని అభ్యంతరం అంబేద్కర్ పేరు పెడితేనే ఎందుకని ప్రశ్నించారు. కుల ఉన్మాదంతో రాజ్యాంగ నిర్మాతను అవమానించడం తగదని మండిపడ్డారు. కోనసీమలో విధ్వంసాల వెనుక గల అరాచక శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు చుంచు రాజు మాదిగ, జనగామ మండల ఇంచార్జి నీర్మాల భాస్కర్ మాదిగ, కొండమంజు శ్రీనివాస్ మాదిగ, ఎర్రవెల్లి దేవయ్య మాదిగ, సుధాకర్, భాస్కర్, అశోక్, బాబు, ప్రవీణ్ కుమార్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలి

### అంబేడ్కర్ చౌరస్తాలో సిపిఐ రాస్తారోకో

### ప్రధాని దిష్టి బొమ్మ దగ్ధం

**హుస్నాబాద్ మే 27 (ప్రజామంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువులు, అధిక ధరలు, అడ్డగోలు పన్నుల భారాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలో భాగంగా సిపిఐ




జాతీయ సమితి పిలుపు మేరకు శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర, ప్రభుత్వ ప్రధాని మెడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ధర్నా కార్యక్రమానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ.... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్య తరగతి కుటుంబాలపై రోజూ రోజుకు అధిక ధరలను మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని బడా వ్యాపార వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంగారు బాటలు వేస్తూ వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్నాయని ఆయన మండిపడ్డారు. ఇక నైనా ప్రభుత్వాల తీరు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో సిపిఐ ప్రజా పోరాటాల బాటలో ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమై పాలకుల మెడలు వంచేందుకు వెనుకడుగు వేయరని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్,జాగీర్ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, కొయ్యడ కొమురయ్య, కొమ్ముల భాస్కర్, అయిలేని మల్లారెడ్డి, తోట అయిలయ్య, తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎనగందుల లక్ష్మీనారాయణ, కొమ్ముల భాస్కర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, అక్బర్, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, జేరిపోతుల జనార్దన్, సిపిఐ మండల నాయకులు వంగోజు భాస్కరా చారి, ఎఐవైఎఫ్ మండల నాయకులు ఏలురి సాయి ప్రసాద్ రెడ్డి, వంగొజు దేవేందర్ చారి, పున్న సాయి, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే సుజిత్ కుమార్, ఏలూరి సాయి, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వానికి సంక్షేమం, అభివఅద్ధి రెండు కళ్లు -మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్ మే 27 (ప్రజా మంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ కు సంక్షేమం, అభివఅద్ధి రెండు కళ్ళు అ మంత్రి కొప్పుల ఈశ్వర్



అన్నారు. ప్రజలందరి సంక్షేమానికి, సముద్ధరణకు,అ్ని రంగాల సర్వతోముఖాభిఅద్ధికి తమ ప్రభుత్వం కఅతుశ్చయంతో ముందుకు సాగుతున్నదన్నారు.నగరంలో బన్సీలాల్ పేటలో ఉన్న "హెూం ఫర్ డిసబుల్డ్"ను శుక్రవారం మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఫిజియోథెరపీ సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం విశేష కఅషి చేస్తున్నదు,నెలకు 3,016 రూపాయల చొప్పున సుమారు 6 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాము చెప్పారు.హెూం చరిత్ర,ఎర్వహణ గురించి మంత్రి కొప్పుల ఫాదర్ జేవియర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులు,అనాథలకు ఆశ్రయం కల్పించేందుకు 1933లో ఈ హెూంను నెలకొల్పినట్లు,దాతలు ఇచ్చే నిధులతో దీ్ని నిర్వహిస్తున్నాము ఆయన మంత్రికి వివరించారు.తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించారు, అభినందించారు జేవియర్ గుర్తు చేసుకున్నారు. ఇందులో ప్రస్తుతం 100 పురుషులు, 260మంది మహిళలు ఆశ్రయం పొందుతున్నారు తెలిపారు.వీరిలో కొందరికి టైలరింగ్, ఎంబ్రాయిడరీ నేర్పిస్తున్నాము, ఆలనాపాలనతో పాటు వైద్య సేవలు అందిస్తున్నాము చెప్పారు.ఈ సందర్భంగా మంత్రి హెూం ఆవరణను పరిశీలించారు,పలువురితో ముచ్చటించారు,వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ హెూం నిర్వహణకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందు ఫాదర్ జేవియర్ కు మంత్రి కొప్పుల హామీచ్చారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే స్టీవెన్ సన్, బిషప్ నెహేమియా, క్రిస్టియన్ ప్రముఖులు శంకర్ లూక్, జీవన్, బెనహర్, డాక్టర్ శ్రవణ్,సదానంద్, అలెగ్జాండర్ తదితరులు పాల్గన్నారు.



## జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అల్పాహారం

**జనగామ మే 27 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని ప్రజ్వల్ టిఫిన్ సెంటర్ యాజమాన్యం సహకారంతో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మానవతా దృక్పథంతో అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, సలహాదారుడు భీమ్ రాజు, డాక్టర్ ప్రవీణ్ కుమార్, టీవీ5 ఉపేందర్ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి కరాటే మాస్టర్ కోయ్యడ రవి, మాస్టర్ అపర్ణ, పాస్టర్ మహేశ్వరి. దురిశెట్టి రాకేష్. ఎండి అప్సర్ పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ ఒక పార్టీ మాత్రమే

### తెలంగాణ ముస్లింలకు ప్రతినిధులు కాదు

### మహమ్మద్ తాజుద్దీన్

**కరీంనగర్ మే 27 (ప్రజామంటలు):** తెలంగాణలోని ముస్లింలకు ఎంఐఎం పార్టీ ప్రతినిధులు కాదని, వారు మాట్లాడే మాటలు అందరు ముస్లింల



మనోభావాలుగా బావించవద్దని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ తాజుద్దీన్ అన్నారు. హనుమాన్ జయంతి రోజున బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మాట్లాడిన మాటలు యావత్ ముస్లింలను కించపరిచే విధంగా ఉన్నాయని కావున వెంటనే కేసు నమోదు చేయాలని కరీంనగర్ 2 వ పట్టణ సీఐ లక్ష్మిబాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ హిందూ ముస్లింలు సొదరులవలే కలిసి మెలిసి ఉంటారని, కానీ బీజేపీ నేతలు మజీదులు కూల్చాలని ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ మతాల మద్య చిచ్చు పెడుతున్నారని, కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ కుమార్ జిల్లా అభివృద్ధిలో ఎన్ని నిధులు తెచ్చారో బహిరంగ పరచాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహమత్ హుస్సేన్, సమధ్ నవాబ్, నేహాల్ అహ్మద్, ఇర్ఫాన్, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ కరీం, ఫిరోజ్, అక్బర్ పాల్గొన్నారు.



ఉప్పల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు జస్టిస్ జి చంద్రయ్య ఆకస్మికంగా తుఖీ చేసి, ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**ధర్మపురి మే 27 (ప్రజా మంటలు) :** రెవెన్యూ అధికారులు ధర్మపురిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 14 ట్రాక్టర్ లను గుర్తించి, పట్టుకో, వీటికి ట్రాక్టర్ లపై జరిమానా వేశారు. వీటితో పాటు బూర్గులపల్లి, ధర్మ పురి



మరియు రాజారాం లో గల సుమారు 670 ట్రాక్టర్ ల విలువ గల ఇసుక డంప్ లను సీజ్ చేసి, మన ఊరు- మన బడి కొరకు, ఈ ఇసుకను తరలిలంచినట్లు అధికారులు తెలిపారు.

## పారిశుధ్యం పౌష్టికాహారంతోనే పిల్లల వికాసం : అదనపు కలెక్టర్ లత

**జగిత్యాల మే 28 (ప్రజామంటలు):** పారిశుధ్యము-పౌష్టికాహారంతోనే ఆరోగ్యం తద్వారా మంచి విద్య అలవడుతుందు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత అన్నారు. స్థాకి భవానగర్ లో సోషల్ వెల్ఫేర్



బాలికలకు హైజిన్ శానిటేషన్ కిట్స్ ను అందించే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యక్రమంలో ఆమె పాల్గన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా ఎస్ సి సంక్షేమశాఖ అధికారి రాజ్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కఅష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీవాస్, సూర్యంతో పాటు వసతి గఅహం అధికారులు పాల్గన్నారు. రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ నుంచి జిల్లా కు కెటాయించిన రెండు వందల హైజిన్ శానిటేషన్ కిట్స్ ను బాలికలకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత మాట్లాడుతూ, విద్యపట్ల విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలంటే ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలనీ, భావితరాల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందు విద్యార్థినులనుద్దేశించి అన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com